Volume V - Issue VIII
August 2022

UESI

# విద్యార్థి వెలుగు

తెలంగాణ



మార్పుకిదే సమయం

# ఇదే సరైన సమయం

ఇతర భాషలను నేర్చుకోవడంలో ఆసక్తిని కనపరచి చిన్నతనంలోనే గ్రీకు, లాటిన్ నేర్చుకొన్నాడు. అవి అతనకి బైబిల్‌ను ఒరిజినల్ భాషలలో అర్థం చేసుకోవడానికి ఉపకరించాయి. ఆవిధంగా, తన పదునాలుగు ఏళ్ళ వయసులో క్రొత్త నిబంధన చదువుతున్నప్పుడు దేవుని తీర్పు విషయమై కనువిప్పు కలిగి మారుమనస్సు పొందాడు. తాను మారుమనస్సు పొందిన తరువాత తాను హాజరయ్యే సంఘంలో న్యూ గునియా ప్రజల మధ్య పనిచేసిన ఒక మిషనరీ మాట్లాడుతున్నప్పుడు, తాను కూడా మిషనరీగా వెళ్ళడానికి నిర్ణయించుకున్నాడు. ఆ సమయంతో దేవుడు తనను సౌత్ అమెరికాలోని ఇండియన్స్ దగ్గరకు వెళ్ళుటకు తనను నడిపిస్తున్నాడని గ్రహించాడు. 19 ఏళ్ళ వయసులో స్పానిష్ నేర్చుకోవడానికి వెనిజులాకి వెళ్ళిన అతను మోలిటోన్ తెగ గురించి తెలుసుకున్న తరువాత యూనివర్శిటీని విడిచిపెట్టాడు. అందరూ ఎంతో వెర్రిగా భావించినప్పటికీ బయటి వ్యక్తులతో సంబంధం లేకుండా క్రూరత్వానికి ప్రసిద్ధియైన మోలిటోన్ తెగకు మిషనరీగా వెళ్ళడానికి ఇష్టపడ్డాడు. మొదట యుకోన్ తెగ గురించి తెలుసుకున్నాడు. తరువాత అతను మోలిటోన్స్‌కు దగ్గరకు వెళ్ళాడు. అతనే బ్రూస్ ఓల్సన్.



అతను 9 నెలల పాటు చిత్రహింసలు, బెదిరింపులను ఎదుర్కొని వారిని క్రీస్తు వద్దకు నడిపించాడు. అతను వారికి పాఠశాలలు, ఆసుపత్రులు మరియు శిక్షణా కేంద్రాలను నిర్మించాడు. స్థానికులచే 'బ్రూచ్కో' అని ఆప్యాయంగా పిలవబడే ఓల్సన్, కొలంబియన్ అరణ్యాలలోని ఇతర తెగల మధ్య పనిని కొనసాగించడానికి అనేకమందిని ప్రేరేపించాడు. అంతేకాకుండా, ఇండియాలోని సెంటినెలీస్ తెగకు సువార్త అందించానికి ప్రయత్నించి 2018లో ఆ తెగ చేతిలో చంపబడిన జాన్ అలెన్ చౌకు జాన్ ముయిర్, డేవిడ్ లివింగ్‌స్టన్ జీవిత చరిత్రలతో పాటు బ్రూస్ ఓల్సన్ జీవిత చరిత్ర కూడా ప్రేరేపణ, ప్రోత్సాహం కలిగించింది.

యేసు క్రీస్తు మాటలు ఎవరి జీవితాన్ని అయినా మార్చేస్తాయి. అవి కేవలం మాటలు కాదు, జీవితంలో సరైన దానిని ఎలా చేయాలో తెలియజేసే సత్యాలు. లూకా 19:10లోని "మనుష్యకుమారుడు నశించిన దానిని వెదికి రక్షించడానికి వచ్చాడు" అన్న యేసు క్రీస్తు మాటలు బ్రూస్ ఓల్సన్ జీవితాన్ని మార్చాయి. యుక్తవయసులోనే తాను తెలుసుకున్న సత్యాన్ని క్రూరమైన మోలిటోన్ తెగకు తెలియజేయాడానికి నడిపించాయి.

ఇతరులకు సేవ చేయడానికి మన ప్రతిభను, తలాంతులను, ధనాన్ని ఉపయోగించాలని, మనం చేసే ప్రతి పనిలో దేవునికి మొదటి స్థానం ఇవ్వాలని ఆయన కోరుతున్నాడు. ఆయన మాటలను త్రోసిపుచ్చే విషయాలను విడిచిపెట్టి, దేవునిపై విశ్వాసంతో ముందుకు సాగాలి. మనం క్రైస్తవ విశ్వాసాన్ని కొనసాగిస్తునప్పుడు, దేవుని చిత్తాన్ని అనుసరించడం నేర్చుకుంటాం. అప్పుడు ప్రపంచంలో మార్పు తీసుకురావడానికి ఏవిధంగా దేవుడు మన ద్వారా పని చేయాలని కోరుకుంటున్నాడో మనం కనుగొంటాం. అప్పుడే బ్రూస్ ఓల్సన్ లాగా ఓపికతో ఎంతటి కఠినాత్ముల జీవితాలలోనైనా మార్పు తీసుకురావడానికి మన జీవితాలను కూడా త్యాగం చేయగలం, వయస్సు అడ్డంకి కాదు. ప్రపంచాన్ని మార్చడానికి ఇదే సరైన సమయం!

– కె. జాన్ భూషణం, మేనేజింగ్ ఎడిటర్

# విద్యార్థి వెలుగు

UESI తెలంగాణ

Volume V - Issue VIII, Aug 2022

A publication of the UESI-TS Publication Trust


## విషయ సూచిక


| | |
|---|---|
| కొత్త ఒరవడి | 4 |
| YOUR TIME STARTS NOW | 7 |
| యూ ఆర్ స్పెషల్ | 11 |
| ఇ.స్టాన్లీ జోన్స్ | 17 |
| ఎదురు తెన్నులు | 22 |
| స్వల్ప కార్యాలు – గొప్ప విజయాలు | 28 |



## EDITORIAL BOARD

Editor and Publisher:

Mr. Dasari Rajesh, Hyderabad

Managing Editor:

Mr. K. John Bhushanam, Hyderabad

Litt. Dept. Secretary: Mr.T.Nani Babu, Hyderabad

**Members:**

Mrs. P. Ruth Vinay, Rangareddy

Mr. S. Simon, Hyderabad

Mrs. P. Raja Kumari, Hyderabad


## UESI-TS Account Details

Name - UESI-TS
Bank - State Bank of India
A/C No - **35233350086**
Branch - Bowrampet
IFSC code - SBIN0020437
Kindly inform the office after depositing amount
Ph. 7386598974

## VV & LITERATURE Account Details

Name - UESI PUBLICATION TRUST
Bank - Canara Bank
A/C No - **0624101037187**
Branch - East Maredpally, Secunderabad
IFSC code - CNRB0000624
Kindly inform the office after depositing amount
Ph. 9491595765

Note:This account is only for VV & Literature purchases

Themes for

Sep'22 - Sailing through storms

Oct'22 - Digital life Vs Devotional life

Note: Please send your write-ups on or before 15th of every month to editorvv2018@gmail.com

## పాఠకుల స్పందన....

ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు మనవి. ప్రతినెల వివిలో వచ్చే ఆర్టికల్స్ మీద మీ సూచనలను, నేర్చుకున్న విషయాలు **పాఠకుల స్పందన....** కు editorvv2018@gmail.com లేక 9491595765 (వాట్సాప్) ద్వారా పంపించగలరు




## నూతన సబ్స్క్రిప్షన్ అమౌంట్ వివరాలు

హార్డ్ + సాఫ్ట్ కాపీ (సంవత్సరానికి)

విద్యార్థులకు – రూ. **150/-**

గ్రాడ్యుయేట్లకు – రూ. **300/-**

హార్డ్ + సాఫ్ట్ కాపీ (లైఫ్ – 10 సం॥రాలు)

విద్యార్థులకు, గ్రాడ్యుయేట్లకు – రూ. **2000/-**

సాఫ్ట్ కాపీ (లైఫ్ – 10 సం॥రాలు)

ఓవర్సీస్‌కు మాత్రమే – రూ. **2000/-**



# కొత్త ఒరవడి

రాజుది పాలమూరు జిల్లాలోని ఓ మోస్తారు పల్లెటూరు. నిరుపేద కుటుంబం, రెక్కాడితేగాని డొక్కాడని పరిస్థితి. చిన్నతనంలోనే తండ్రి మరణించడంతో, భారమంతా తల్లిపైనే పడింది. ఇద్దరు అక్కలు, తమ్మునితో సరదాగా గడిచింది బాల్యం.

స్వగ్రామంలో ప్రాథమిక పాఠశాల, పొరుగూరిలో ఉన్నత పాఠశాల పూర్తిచేశాడు. చిన్న వయసులోనే అక్కలకు వివాహం కావడంతో ఎలాగైనా రాజును పెద్ద చదువులు చదివించాలని తల్లి పట్టుదల. జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేట్ కళాశాలలో ఇంటర్మీడియట్ జాయిన్ అయ్యాడు రాజు.

కొత్త ప్రాంతం, నూతన స్నేహితులు, సరదాగా గడపాలనే వయసు తోడవడంతో సినిమా, షికార్లు, అమ్మాయిలతో సాన్నిహిత్యం అలవాటుగా మారింది. రాజు తల్లికి దు:ఖం వచ్చినప్పుడు, కష్టాలు ఎదురైనప్పుడు గ్రామంలోని పాస్టర్ దగ్గరకు వెళ్ళి ప్రార్థన చేయించుకునేది, కాని రాజుకు మాత్రం ఇష్టం ఉండేది కాదు.

రాజుకు గోపి అనే స్నేహితుడు పరిచయమయ్యాడు. ఇద్దరిది ఒకే హాస్టల్ కావడంతో తరచుగా మాట్లాడుకునే వాళ్ళు. గోపి క్రమం తప్పకుండా చర్చికి వెళ్ళడం, బైబిల్ చదవడం, ప్రార్థన చేయడం చేస్తుండేవాడు. చదువులలోను చురుకైనవాడే. గోపి మాట తీరు, చదివే విధానం రాజును ఆకర్షించింది. రెండు విభిన్న స్వభావాలు కలిగిన వారి మధ్య స్నేహం పెరిగింది. ఒక రోజు గోపి రాజును బైబిల్ స్టడీకి ఆహ్వానించాడు. అయిష్టమైనప్పటికీ మిత్రుని మాట కాదనలేక వచ్చాడు. శ్రీనివాస్ అన్న వాక్యాన్ని బోధించాడు. రాజుకు కొత్తగా అనిపించింది. మునుపెన్నడూ అలాంటి మాటలు వినలేదు. వివరణాత్మక విషయ పరిశీలన రాజును ఆకట్టుకుంది. తాను ఏ పనిలో ఉన్న క్రమంగా బైబిల్ స్టడీస్‌కు హాజరయ్యేవాడు.

ఒక రోజు దేవుడు మాట్లాడాడు. పాపంతో మరణిస్తే నిత్య నరకం లభిస్తుంది. వాటిని ఒప్పుకొని యేసుక్రీస్తుని స్వంత రక్షకునిగా అంగీకరిస్తే నిత్యజీవం లభిస్తుందని తెలుసుకొని, వెంటనే తన జీవితంలో చేసిన తప్పులన్నిటినీ కన్నీటితో ఒప్పుకొని యేసుక్రీస్తును రక్షించమని కోరాడు. మారుమనస్సు పొందాడు. ఆరోజు పొందిన సంతోషం జీవితంలో మరెప్పుడూ పొందలేదు. ఇది దేవుని కార్యమని నమ్మాడు. తనలో జరిగిన మార్పును శ్రీనివాస్ అన్నతోను, స్నేహితుడు గోపితోను పంచుకున్నాడు.

వెంటనే గోపి, రాజును తీసుకెళ్ళి యాదగిరి అన్నకు పరిచయం చేశాడు. వాళ్ళ ముగ్గురిది ఒకేమాట. ఇక నుండి క్రమం తప్పకుండా కలిసి విద్యా, ఆధ్యాత్మిక విషయాల గూర్చి చర్చించి ప్రార్థించు కోవాలనుకున్నారు. యాదగిరి అన్నకు వృత్తిరీత్యా, కుటుంబ బాధ్యతల వలన సమయాభావం ఉన్నప్పటికీ వారికోసం తప్పక సమయాన్ని కేటాయించేవాడు. ఆ సహవాసంలో రాజు, గోపి చాలా సంతోషించేవారు. వారి చిన్న ప్రార్థనా సహవాసం వ్యక్తిగతంగా వాళ్ళకు మేలు చేయడమే గాక అనేక మందికి, పరిచర్యకు ఆశీర్వాదకరంగా మారింది.

యుఇయస్ఐ – తెలంగాణ రాష్ట్రం విద్యార్థుల సౌవార్తిక జట్లు అనే కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టింది. యాదగిరి అన్న గోపి, రాజులకు స్టూడెంట్ ఇవాంజలిజమ్ టీమ్ గురించి (సెట్) వివరించాడు. ఇద్దరికీ ఇట్టే అర్థమయ్యింది. రెట్టింపు ఉత్సాహంతో మాట్లాడుతున్నారు. అన్న... ఇకనుండి మైక్రో ప్రేయర్ సెల్స్‌కు మీ ఇంట్లో, మా హాస్టల్‌లో కాకుండా, కళాశాల ప్రాంగణంలో కలుద్దామన్నారు. గోపి, రాజు ఐదు నిమిషాలలో ఆ ఏరియాలో గల కళాశాలల పట్టికను తయారు చేశారు.

ఇక ప్రతివారం వారి యంపిసి స్థలం ఒక కొత్త కళాశాల ప్రాంగణం. దారిలో వస్తూ, వెళ్తుండగా ఆయా కళాశాలకు అందుబాటులో ఉన్న చర్చిలను, హాస్టల్స్‌ను స్వరే చేయడం ప్రారంభించారు. సర్వే చేసిన ప్రతి అంశం గురించి వ్యక్తిగతంగా, సమూహంగా ప్రార్థించేవారు.

యాదగిరి అన్నకు ఏదో వెలితి! గోపి, రాజుల కుటుంబాల నేపథ్యం కొంతవరకే తెలుసు. వారి కుటుంబ సభ్యులను చూడాలని తన ఆశ. ఇదే విషయాన్ని వారితో ప్రస్తావించాడు. గోపికి, రాజుకు చెప్పలేనంత సంతోషం.

రాజులో వచ్చిన మార్పును తల్లి ద్వారా తెలుసుకున్న ప్లాస్టర్ గారు ఎంతో సంతోషించారు. ఊరెళ్ళిన ప్రతిసారి గోపి, రాజు వారి గ్రామ సంఘాలలో చురుకుగా పాల్గొనేవారు. చిన్న పిల్లలకు సండేస్కూలు, యువకులకు కొత్త పాటలు నేర్పించేవారు. అంతే కాదండోయ్ చర్చి అంతా శుభ్రపరచి ఊడ్వడం, తుడవడం, కుర్చీలు వేయడం, చాపలేయడం ఒకటేమిటీ, ప్రేమావిందులో, గృహ కూడికలో, శుభకార్యాలలో వంట దగ్గరి నుండి వడ్డించే వరకు వీరి హస్తమే ముందుండేది. అలాగని ఆరాధన సమయాన్ని నిర్లక్ష్యం చేసేవారు కాదు. ప్రారంభ ప్రార్థన మొదలుకొని, ఆశీర్వాదం వరకు పాటలు పాడుచూ, దేవుని ఆరాధిస్తూ, బైబిల్ పఠనం చేస్తూ శ్రద్ధగా వాక్యం వినేవారు. వీధి, సమీప గ్రామాల సువార్త పరిచర్యలో పాస్టర్ గారికి చేదోడుగా ఉండేవారు. వాయిద్యాలు వాయించడంలోను నిష్ణాతులే సుమా. సమయ సందార్భాలను బట్టి తమ స్నేహితులకు యేసుక్రీస్తును పరిచయం చేసేవారు, చర్చికి ఆహ్వానించేవారు. తమకు కలిగిన దానిలో సంఘానికి, పేదవారికి సహాయం చేసేవారు. మరి ముఖ్యంగా తమ యవ్వనప్రాయాన్ని బట్టి ఎవరును తృణీకరించకుండ చాలా పరిశుద్ధంగా జీవించే వారు. పాపానికి దూరంగా ఉండేవాళ్లు.

గోపి, రాజుల గ్రామ సందర్శన ప్రణాళికను యాదగిరి అన్నతో కలిసి సిద్ధం చేశారు. మొదటగా రాజు గ్రామానికి వెళ్ళాలనుకున్నారు.

ఆ రోజు ఆదివారం సంఘానికి ప్రత్యేక సందేశకులు వచ్చారని కోలాహలం. బాలబాలికలు, యువకులు, స్త్రీలు, పురుషులు, వృద్ధులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. యాదగిరి అన్న వాక్య సందేశం చేశాడు. పరిశుద్ధాత్మ దేవుడు ప్రతి హృదయాన్ని సంధించాడు. యుఇయస్ఐ పరిచర్య గురించి గోపి వివరించాడు. విద్యార్థుల గూర్చి ప్రార్థించి, పనిచేసే వారున్నారనే విషయం యువకులను ఆకట్టుకుంది. వాక్య సందేశం మంత్రముగ్ధులను చేసింది. మధ్యాహ్న భోజనం రాజు వాళ్ళ ఇంటిలో చేశారు.

రాజు వాళ్ళ గృహానికి గోపి, యాదగిరి అన్న రావడంతో వాళ్ళ అమ్మ సంతోషానికి అవధులు లేవు. "యెహోవా మహోన్నతుడైనను అయినను దీనులను లక్ష్యపెట్టును" (కీర్తనలు 138:6) "నలిగినవారి ప్రాణమును ఉజ్జీవింపజేయుటకును, వినయముగల – వారియొద్దను, దీన మనస్సు గలవారియొద్దను నివసించుచున్నాను" (యెషయా 5:15) అను పరిశుద్ధ లేఖనాలు వీరి సందర్శనతో ఉత్సాహాన్నిచ్చింది.

సాయంకాల సమయంలో గ్రామమంతా తిరుగుతూ పలుచోట్ల గ్రామం కోసం, ప్రజల రక్షణ కోసం

ప్రార్థించారు. సాయంత్రం, రాజు తన స్నేహితులను యూత్ మీటింగ్‌కు పిలిచాడు. వారిలో కొంతమంది ఇతర మతాల వాళ్ళు కూడా ఉన్నారు. యాదగిరి అన్న కెరీర్ గురించి మాట్లాడుతూ క్రీస్తును పరిచయం చేశాడు. ఆ గుంపులో ఉన్న హరి, రాజ్ కుమార్, రామారావులకు వీరి మాటలు ఆలోచింపజేశాయి. నిజదేవుని గూర్చి తెలుసు కోవాలని, క్రీసు బోధనలు వినాలని, బైబిల్ చదవాలని ఆత్రుతగా ఉన్నారు.

వచ్చిన వారిలో చాలామందికి తమ భవిష్యతుపై సరియైన అవగాహన లేదు. యాదగిరి అన్న మాట్లాడుతూ 10వ తరగతి తర్వాత పై చదువులకు వెళ్ళేవారు ఏయే కోర్సులు ఎంపిక చేసుకోవాలో తెలిపాడు. ఆయా కళాశాలలు, యూనివర్శిటీలు ఆఫర్ చేస్తున్న కోర్సులు, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సహాల గురించి వివరించారు. చదువుతో పాటు లక్ష్యాలను సిద్ధం చేసుకోవాలని కోరారు. పోటీ పరీక్షల కొరకు సిద్ధపాటు, భాషా మాధ్యమాల అవరోధాలు, వాటిని అధికమించేందుకు కావలసిన ప్రణాళికలను సూచించాడు. 'ఎక్స్పెక్ట్ గ్రేట్ థింగ్స్ ఫ్రమ్ గాడ్, అటెంప్ట్ గ్రేట్ థింగ్స్ ఫర్ గాడ్' అని విలియం కేరి వంటి మహనీయుడు పలకిన మాటలు ఉత్తేజపరిచినవి. "మీలో ఎవనికైనను జ్ఞానము కొదువగా ఉన్నయెడల అతడు దేవుని అడగవలెను, అప్పుడది అతనికి అనుగ్రహించ బడును. ఆయన ఎవరిని గద్దింపక అందరికిని ధారాళముగా దయచేయువాడు" (యాకోబు 1:5) అన్న బైబిల్ మాటలు ఆత్మ స్థైర్యాన్నిచ్చాయి. యువకుల ముఖంలో సంతోషం, వీరి మోములో, చెరగని దరహాసం.

వారి ప్రణాళిక సంపూర్తి చేయబడింది. పాత మిత్రుల కలయిక, కొత్త స్నేహితుల పరిచయం గుండె నిండా సంతోషాన్నిచ్చింది. మరి ముఖ్యంగా రాజు కుటుంబంతో గడిపిన మధుర క్షణాలు హృదయాన్ని తెప్పరిల్ల చేసింది. క్షేమంగా గమ్యం చేరగానే గోపి వాళ్ళ గ్రామ సందర్శన కోసం వారి మెదళ్ళకు పదును పెట్టారు. ఆ తదుపరి యాదగిరి అన్న వంతు....

---

**ఈ వ్యాసం (స్టూడెంట్ ఇవాంజలిజం టీమ్) సెట్ పైనా అవగాహన కొరకు ఇవాంజలిజం మరియు టెస్టిమోని డిపార్ట్‌మెంట్, యుఇయస్ఐ – తెలంగాణ చేత వ్రాయబడింది.**

✦ ✦ ✦ ✦ ✦ ✦ ✦ ✦

UESI TELANGANA

# WANTED ACCOUNTANT

**Job description**

**Roles and Responsibilities**

1. Tally entries for sales/Cash/purchases and Bank transactions.
2. Good communication skills with written and spoken English
3. Good knowledge of the Microsoft Office suite (Word, PowerPoint, Excel).
4. Aging and linking of all party, employee, and expense ledgers.
5. Should have knowledge of data entry in ERP Tally 9.0 day to day accounting and bookkeeping, filing of GST and Maintaining books of accounts, balance sheets, financial statements, Liasoning with Chartered Accountants, etc
6. Coordination with external and internal auditors.

**Qualification**

1. Born again experience
2. EU background and having definite call for students' ministry.
3. UG: B.Com in any Specialization
4. PG: M.Com in any specialization (Preferable)

**Experience**

B. Com graduate with a minimum of 2-3 years' experience.

**Please Note**

1. Salary will be paid according to the approved pay structure.
2. Send your requisition letter to rajesh4christos@gmail.com before 21st Aug 2022

- Executive Committee, UESI-TS




**- Jane Celestial Joy**

"I am still young, recently came to know the Lord, still a first year student'', 'Not matured enough', 'Still need a lot of Biblical teaching',
'What will people think of me?'
'Will they listen to me, if I share my idea since I am still a fresher?',
'Would I be able to do it?" " If I take a stand for the Lord, will it make any difference?'
Are these the doubts in your mind? Is that what your thinking says?
Are your inadequacies stopping you from being who God wants you to be?
But what does God say about it?
Should I wait till I attain perfection/till I think that I'm matured enough?
Let us see what the Bible says.

## 1. Set an Example

Let no one look down upon you! Let them look up to you!!

Don't let anyone look down on you because you are young, but set an example for the believers in speech, in conduct, in love, in faith and in purity (1 Tim 4:12v).

When I am able to set an example for others, leading a model life, then what I do and say matters and people value it. Age doesn't come in the way of doing God's work

## 2. Time is Running Out

If you are a first year student, you have only 2 years left, to let all your classmates know about Jesus.

Your college life will end in 1 or 2 years, you are left with very less time to witness for Christ and impact your friends and classmates. If not now, then when? Time is running out.

Second coming is near. Jesus is coming soon, Rev 22:12. We are not sure of the timing but His coming is certain.

## 3. God Enables

"But you will receive power when the Holy Spirit comes on you; and you will be my witnesses in Jerusalem, and in all Judea and Samaria, and to the ends of the earth" (Acts 1:8v).

We might think that we are not equipped enough, but God will give us the strength, power and wisdom to be witnesses for Him, whenever the opportunity comes, if we are willing to surrender unto Him.

In God's word, we have people who obeyed God's calling in their youth.

Young boy Samuel ministered before the Lord. 1 Samuel 3: 1v

Jeremiah responded to God's appointment, despite his insecurities in his youth."Before I formed you in the womb I knew you, and before you were born I consecrated you; I appointed you a prophet to the nations." Then I said, "Ah, Lord GOD! Behold, I do not know how to speak, for I am only a youth." But the LORD said to me, "Do not say, 'I am only a youth'; for to all to whom I send you, you shall go, and whatever I command you, you shall speak. Jeremiah 1:5 to 7v



In the contemporary times, we have committed people like Dr.Ida Scudder (founder of CMC Vellore) who decided to get trained as a medical doctor to serve the needy in India, in her late teens.

Let me share some incidents from my life since my childhood about how God moulded me, shaped me into a useful instrument for the glory of God.

I accepted Christ as my Savior at an age of 6 through my mom's personal evangelism. I am sharing this to enforce that no age is too young to be born again. At the age of 10, I attended a missions retreat in which I had decided to serve God as a missionary doctor. During my school days, I used

to read Bible in my lunch hour, which raised enthusiasm in a friend of mine and she came to know the Lord.

**a. God equips those He calls.**

In an LT Camp, in my school days, I had decided to take a Bible study at the age of 15, when I enter into my college studies. Being a graduate's daughter, God gave me the privilege to acquire good training in various camps in my school days itself. In fact, God was preparing me. By the time I entered college, I was equipped with the right teaching to prepare and take bible studies.

**b. When God is with us, even our small efforts make a big impact!**

I started personal evangelism in my residential private college campus during movie time, when all my classmates were watching movie and one homesick girl was left out crying in the corridor. God enabled me to share the good news with her and she came to the saving knowledge of Christ. We, as two believers, started praying daily in my room and that evoked the interest in some of our friends of other faith and they too started attending the bible study.

**c. God creates new opportunities, despite the hindrances!**

A problem arose when one of those attending the bible study refused to bow down to the idols when she went home. Our management came to know about our bible study from her parents. Even some of my school mates, who were studying with me then, complained against me regarding this issue. Our principal called me to his office and warned me not to conduct any bible studies and to just pray individually. That was our final exam time and after we finished our first year of Intermediate, we were shifted to another campus for our second year and we started having Bible studies again in the new campus. We used to skip our lunch once a week and gather for bible studies in the lawn area that was hidden in between the trees and have bible study and pray. God enabled us to carry it on throughout my second year of Intermediate, without any hiccups. A few years later, I came to know that a girl, who accepted the Lord from that Bible study took a stand for the Lord and married a good Christian from EU background. Our small efforts make a big impact in the lives of others. Praise be to God!!

**d. God honours our desire to serve Him!**

Despite the heavy competition, God gave me a medical seat in a Govt. College. After I got into my First year MBBS, (ours was the first batch of our college), a few of us started gathering and praying. During the Inauguration of our college, amidst all the students, only 3 of us got the opportunity to speak to our Chief Minister and the President of Congress during that time and God blessed me with the wisdom needed to speak the right words at the right time. Then I realized that God can use simple people like us to be instruments in His hand, to raise a good testimony



> There is no one who is insignificant in the purpose of God
>
> - Alistair Begg

for Him. During Christmas season, we were just planning to organize a small gathering for only Christian girls of our hostel. Then one of the girl from other faith asked us," Why are you not inviting us? Can't we be a part of the celebrations too?" We realized that God speaks to us in mysterious ways. We gathered courage, after much prayers, to approach our warden to conduct the program in our hostel mess and she gladly agreed. So, few of us , Christian girls, could share the good news with all our batchmates in the hostel. God certainly opens the doors for us. I was a sensitive and empathetic person, but God used even my personality (which I considered as my weakness) to comfort and counsel my classmates and juniors. We could also raise a second line leadership who could carry the ministry forward. God had taught me how to balance my studies and ministry. Excelling in my studies and scoring distinction and being topper in a few subjects, was all God's grace, which He used for His glory. Then my classmates started closely observing me for what I speak and do and started asking the reason behind them and I could clearly speak of Christ to them.

Since childhood, I had a desire to work as a missionary doctor. After finishing my PG, God gave me a God-fearing life partner, who has the same burden as me and we both are serving the Lord in a mission hospital , for His glory. I realized that God fulfills our desires when they are aligned with His will.

At any age, we can witness for the Lord, whereever we are. It is our availability that matters and not our ability.

**[1]YOU ARE NEVER TOO YOUNG TO LIVE FOR CHRIST'**
**SOLI DEO GLORIA!!**

**References:**

1. "Desiring God " article published on November 15, 2016 by Lesetja Lekoloane

**Jane Celestial Joy, Kotagiri**



# యూ ఆర్ స్పెషల్

నేటి కళాశాల విద్యార్థులు ముందటి తరానికి కంటే భిన్నంగా ఉన్నారు. ఈ రోజులలో స్కూల్ చదువు ముగించుకొని కళాశాలలో తమ చదువులను ప్రారంభించినప్పుడు, అనేక సవాళ్లు, ఒత్తిళ్లను ఎదుర్కొంటున్నారు. అలాగే తోటివారి ప్రభావంతో చెడు అలవాట్లకు, మాదకద్రవ్యాలకు వ్యసనపరులుగా మారిపోతున్నారు మరియు వారి ప్రవర్తన ఆత్మహత్యా ప్రయత్నాలకు దారితీస్తుంది. విద్యార్థులు అనుచితంగా వ్యవహరించే తీరు, వారి గుంపులో ఉన్న ప్రతి ఒక్కరికీ హాని కలిగిస్తుంది. తత్ఫలితంగా, వారు నిరాశ, నిస్పృహలకులోనై చదువుపై దృష్టి పెట్టలేకపోతున్నారు. అట్టివారికి భద్రత, గౌరవం మరియు ప్రేమతో కూడిన వాతావరణాన్ని అందించాలి. విద్యార్థులు తమకు తాముగా సౌకర్యవంతంగా ఉన్నట్లుగా భావించే సురక్షితమైన వాతావరణాన్ని కలిగించే ఉద్దేశంతో యుఇయస్ఐ విద్యార్థుల మధ్య పరిచర్య చేస్తుంది. విద్యార్థి పరిచర్యలో విశ్వాస విద్యార్థుల పాత్ర ప్రత్యేకమైనది. తోటివారిని అర్థం చేసుకోవడానికి వారు బెస్టీస్ అవ్వనవసరం లేదు. భావాలను అర్థం చేసుకోవడం, వారి గురించి శ్రద్ధ వహించడంలో విశ్వాస విద్యార్థుల పాత్ర అమోఘం. అంతేకాకుండా, వారికున్న ప్రత్యేకమైన సామర్థ్యాలు, ప్రతిభాపాటవాలతో విద్యార్థులను సమర్థవంతంగా చేరుకోని క్రీస్తు శిష్యులనుగా చేయగలరనుటలో అతిశయోక్తిలేదు.



# సరైన సమయం


– అభిషేక్

దినములు చెడ్డవి గనుక, మీరు సమయమును పోనియ్యక సద్వినియోగము చేసికొనుచు, అజ్ఞానులవలె కాక, జ్ఞానులవలె నడుచుకొనునట్లు జాగ్రత్తగా చూచుకొనుడి (ఎఫెసీ 5:15-16).

నేడు సమాజంలో మానవుల అమానుష ప్రవర్తనను మనం గమనిస్తున్నాం. వారి క్రియలు ఏవి కూడా సహించదగినవి కాదు. ఈ భౌతిక ప్రపంచంలో నిష్ప్రయోజనమైన సంపదలను సొంతం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఆ క్రమంలో, వ్యసనాలకు, లోకానుసారమైన పనుల చేత తప్పుదారిలో నడిపించబడుతున్నారు. ఈ తప్పుడు భావనలు మానవునికి దేవుడిచ్చిన కర్తవ్యాన్ని తోసిపుచ్చేలా చేస్తున్నాయి.

విశ్వాసులంగా పిలువబడే మనం కూడా అలాంటి ప్రగల్భాలకు తిరస్కారకరమైన పనుల గురించి ప్రగల్భాలు పలుకుతాం.

మనం దేవుని వాక్యాన్ని త్రోసివేసి, ఆయన చిత్తానికి అవిధేయులమయ్యాం. దేవుని వాక్యం సూచించినట్లుగా, రోజులు చెడ్డవి కాబట్టి, సేవ చేయడంలో, సువార్త ప్రకటించడంలో, వ్యక్తిగతంగా మన బాధ్యతను నిర్వర్తించడంలో మన సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. దేవుని బిడ్డలైన మనం నేటి తరానికి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సువార్తను ప్రకటించేందుకు ప్రతిస్పందించాలి. 'ఈ తరాన్ని చేరుకోగలిగిన ఏకైక తరం మన తరమే.' అని ఆస్వాల్డ్ జె.స్మిత్ అన్నాడు.



మనం అంత్యదినాలలో మరియు మన రక్షకుడైన యేసుక్రీస్తు రెండవ రాకడకు సమీపంలో ఉన్నాం. మనం ప్రమాదకరమైన పరిస్థితులను చూస్తున్నాం, కాబట్టి మనం ప్రభువును ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి. ఇది ఇప్పుడు సరైన సమయం.

అంతేకాకుండా, లోకంలోకి వెళ్ళి మిషనరీలుగా రక్షించబడని ఆత్మలను ఆయనవైపుకు ఆకర్షించడం, చేరుకోనివారిని చేరుకోవడం, సువార్తను ప్రకటించడమనేది దేవుని సేవిండానికి లభించే ఘనత/ఆధిక్యత. 'సువార్తను అన్ని జనాంగాల్లో ప్రకటించేందుకు ప్రయత్నించడం ఆ సువార్తకు అప్పగించబడినవారి కర్తవ్యం' అని విలియం కేరీ అన్నాడు.

దేవుని నుండి మనకు లభించిన ఏ అవకాశమైనా నేడు దుర్వినియోగం కాకూడదు. దేవుడు మనకు అనుగ్రహించిన అమూల్యమైన సమయంలో, మనం ఇంకా సజీవంగా ఎందుకున్నామంటే, గొప్ప ఆజ్ఞను నెరవేర్చడానికి మాత్రమే (ఆయన వారితో ఇట్లనెను, 'లోకంలోకి వెళ్లి సమస్త సృష్టికి సువార్తను ప్రకటించుడి.' మార్కు 16:15).

మంచి, చెడు అనే సమయం, మంచి చెడ్డ దినాలని లేవు. ఆయన మంచివాడు కాబట్టి దేవుడు చేసిన ప్రతిదీ మంచిదే. లోకంలో దేవుని పని గురించి ఆలోచించడానికి, కృషి చేయడానికి ఇదే సరైన సమయం. ఈ రోజుల్లో ఇంకా చేరుకోని, ఇతర విశ్వాస మిత్రులను చేరుకోవడానికి ప్రయత్నించాలి. అంతేకాకుండా, ప్రతి వ్యక్తి రక్షణ కోసం మనం ప్రార్థించాలి. ఎందుకంటే, రక్షణ అందరికీ దేవుడిచ్చిన బహుమానం. రక్షించానికి యేసు క్రీస్తు సిలువ వేయబడి ఆయన అమూల్యమైన రక్తాన్ని చెల్లించాల్సి వచ్చింది.

నేటి తరానికి చెందిన విద్యార్థులుగా మనం పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో దేవుని గొప్పతనాన్ని, సువార్తను ప్రకటించాలి. ఆ విద్యా సంస్థలను ప్రభావితం చేయడం కేవలం విద్యార్థుల ద్వారానే జరుగుతుంది. ఆ ఉద్దేశాన్ని నేరవేర్చడానికి, మనం ఇంతకు ముందు పేర్కొన్న విధంగా పనిచేయాలి.

పరిచర్యలో విద్యార్థి బాధ్యతను తెలియజేసే కొన్ని విషయాలు ఈ క్రింద ఇవ్వబడ్డాయి.

1. మొదట అకడమిక్స్ కోర్సుల్లో రాణించాలి.
2. పరిచర్యకు ఉపకరించే నూతన సాంకేతిక మార్పులకు అనుగుణంగా మారాలి.
3. ఇతర విశ్వాసాలకు చెందిన స్నేహితులతో చక్కటి సంబంధాన్ని కలిగియుండాలి.

4. సరైన ప్రణాళిక కలిగి బైబిల్ స్టడీస్, పరిచర్యను సమయానికి నిర్వహించాలి.
5. బైబిలు స్టడీస్‌కు క్రమంగా హాజరయ్యే వారితో సమయం వెచ్చించి ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలి.
6. జూనియర్స్‌ను చదువులో, ఆత్మీయంగా మెరుగ్గా ఉండేలా ప్రోత్సహించాలి
7. క్రమంగా జరిగే ప్రోగ్రామ్‌కు హాజరవ్వాలి
8. ప్రార్థనా యోధుడుగా ఉండి విద్యార్థుల రక్షణ కోసం ప్రార్థించాలి.

మనం దేవుని చిత్తాన్ని తెలుసుకొని ఆత్మఫలం ఫలిస్తూ, దేవుడిచ్చిన తలాంతులను ఉపయోగించాలి. మన సమయాన్ని, ధనాన్ని, తలాంతులను ఉపయోగించడం త్యాగం కాదు గానీ దేవునితో కలిసి పనిచేసే ఆధిక్యత, ఘనత.

---

**వై. అభిషేక్,** జేఎన్‌టీయూలో బి.టెక్ రెండవ సంవత్సరం చదువుతూ కూకట్‌పల్లి ఇయు కార్యదర్శిగా ఉంటున్నారు



## ప్రత్యేకతే ఆధిక్యత

– పి.ఆషికా షారోన్

“**మీ** మాట వినే దేవుడు, మీ వెనుక ప్రేమ శక్తి, మీలో ఉన్న మరియు మీ ముందు ఉన్న స్వర్గం అంతా మీకు ఉంది. మీకు కాపరి ఉంటే, ప్రతి పాపానికి దయ, ప్రతి మలుపుకు దిశ, ప్రతి మూలకు ఒక కొవ్వొత్తి మరియు ప్రతి తుఫానుకు ఒక లంగరు ఉన్నట్లే. మీకు కావాల్సిన వన్నీ ఉన్నాయి.” – మాక్స్ లూకాడో



మీ దేవుడు ఎంత గొప్పవాడో, ఆయన మీ కోసం ఏమి చేశాడో, ఆయన మీకు ఎంత సన్నిహితంగా ఉన్నాడో తెలుసుకునేంతవరకు మీరు ఎంత ప్రత్యేకమైన వారో మీకు సరిగ్గా తెలియదు. క్రీస్తులో మీ స్థానాన్ని తెలుసుకున్న తర్వాత, మీరు ప్రజలను చూసే విధానం, విషయాలకు విలువ ఇవ్వడం మరియు సమయాన్ని అర్థం చేసుకోవడంలో మీ దృక్పథం మారుతుంది.

యు.ఇ.యస్.ఐ అనేది ‘విద్యార్థులు చేత, విద్యార్థులు యొక్క మరియు విద్యార్థుల కోసం’ ఉన్న ఉద్యమం. ఈ ఉద్యమంలోని ఇయు విద్యార్థులుగా, క్రీస్తు రక్తం ద్వారా విమోచించబడి, అనుదినం పరిశుద్ధపరచబడుతున్నప్పుడు, దేవుడు చూచినట్లే క్యాంపస్‌లో నశించిపోతున్న విద్యార్థులను చూడాలని మనం పిలువబడ్డాం. క్రీస్తు ఈ భూమ్మీద ఉన్నప్పుడు, ప్రజలను చూసినప్పుడు కాపరి లేని గొఱ్ఱెలవలె ఆయన కనికరంతో కదిలించబడ్డాడు.

విద్యార్థులు సమాజంలో కీలక పాత్ర పోషిస్తారు. మన దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లో ఉందని ఒకరు అన్నారు. వీరు తెలివైనవారు మరియు అభిప్రాయ రూపకర్తలు. వారు బలమైన మరియు శక్తితో నిండినవారు, ధైర్యవంతులు మరియు వారు నమ్మినదాని కోసం త్యాగాలు చేస్తారు. అందుకే రాజకీయ నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం వాటిని ఉపయోగించుకొంటారు, ఛాందసవాదులు వారి తత్త్వాన్ని వారిపై రుద్దుతారు మరియు మత నాయకులు వారి మనస్సులను తప్పుదారి పట్టిస్తారు.

క్యాంపస్‌లోని విద్యార్థులు ఇతరులకు తెలువబడాలని మరియు గుర్తించబడాలని కోరుకుంటారు. వారు గుర్తింపు కోసం ఆరాటపడుతుంటారు, మరియు వారిలా ఆలోచించే ట్రెండీ బాయ్స్ మరియు గార్ల్స్‌తో స్వేచ్ఛగా ఆనందిచాలని కోరుకుంటారు. ‘ఈ యుగ సంబంధమైన దేవత అవిశ్వాసులైనవారి మనో నేత్రములకు గ్రుడ్డితనము కలుగ జేసెను.’ (2 కొరింథీ 4:4). వారికి దేవుని గూర్చిన ఆలోచన సత్యంపై ఆధారపడి ఉండదు, కానీ భావాలు, నమ్మకాలపై ఆధారపడి ఉంది.

అలాంటి విద్యార్థుల మధ్య, దేవుడు నిన్ను క్యాంపస్‌లో ఇయు విద్యార్థిగా ఉంచాడు. నిత్య సంకల్పాన్ని బట్టి నీవు క్యాంపస్‌లో ఉండడం చాలా ముఖ్యం. నీ తరంలో నీ చుట్టూ ఉన్న విద్యార్థులను

నీవు చేరుకోలేకపోతే, మరెవరూ చేయలేరు. ప్రతి ఇయు విద్యార్థికి 'నీవు ఈ సమయమునుబట్టియే రాజ్యమున (క్యాంపస్) కు వచ్చితివేమో ఆలోచించు కొనుమని' గుర్తు చేయాలి (ఎస్తేరు 4:14).

ఒక ఇయు విద్యార్థిగా, నీవు దానియేలు వలె క్యాంపస్‌లో నిలబడాలని, యోసేపులా సాక్షిగా, నెహెమ్యాలా మక్కువతో, పౌలులా తర్కించాలని పిలువబడ్డావు. విద్యార్థులు సమస్యలకు సమాధానాల కోసం మొఖ్యపెట్టినప్పుడు, దేవుని వద్ద సమాధానాలు ఉన్నాయి. నీవు మాత్రమే ఆ ఖాళీలో నిలబడగలవు.

**నీవు ప్రత్యేకమైనవాడవు/దానవు ఎందుకంటే...**

1. నీవు మాత్రమే విద్యార్థులతో సంబంధం కలిగియుంటావు. కాలేజీ/క్యాంపస్‌లోని ఒక విద్యార్థి మాత్రమే ఇతర విద్యార్థులతో సులభంగా సన్నిహిత సంబంధాన్ని కలిగివుండగలవు.
2. నీవు ప్రతిభా పాటవాలు కలిగియున్నట్టు ప్రతి విద్యార్థి ఏదో ఒక విధంగా ప్రతిభను కలిగి యుంటాడు. విద్యార్థి రోజుల్లో ప్రతిభా పాటవాలు ఉన్నత స్థాయిలో ఉంటాయి.
3. నీకు అనేక సారూప్యతలు ఉన్నాయి: ఎంతెక్కువ సారూప్యతలు ఉంటే అంతెక్కువ తోటి విద్యార్థులకు అంత అందుబాటులో ఉంటావు.
4. విద్యార్థిగా క్యాంపస్‌లో నీవుండే సమయం తక్కువ మరియు విలువైనది. సుమారు ఏడు సంవత్సరాల విలువైన జీవితం కళాశాల ప్రాంగణాలలో గడుపుతావు. క్యాంపస్‌లను ప్రభావితం చేసే మరియు విద్యార్థులను ప్రభావితం చేసే సమయం ఇదే.
5. దేవుడు నీకు శక్తినిస్తాడు. నీ బలహీనతలలో నిన్ను బలపరచేది దేవుడే.
6. సమాధానపరచు సువార్తను ప్రకటించే ప్రత్యేక ఆధిక్యత నీకు ఇవ్వబడింది కనుకనే నీవు పిలువబడ్డావు.

అందుకే, ఒక విశ్వాస విద్యార్థిగా, నీవు క్యాంపస్‌లో ఉండవలసిన వాడవు/దానవు. ఎందుకంటే, అర్థం మరియు ఉద్దేశం లేకుండా ఉన్న విద్యార్థుల ఆంతరంగపు రోదనలకు సువార్తను అందించేందుకు నీవు క్యాంపస్‌లో ప్రకాశించాలని దేవుడు కోరుకుంటున్నాడు. ఇయు విద్యార్థులందరూ ఈ గొప్ప ఆధిక్యతను సొంతం చేసుకోవడానికి మరియు గొప్ప ఆజ్ఞను నెరవేర్చడానికి ప్రభువు శక్తిమంతులను చేయును గాక

---

**పి. ఆషికా షారోన్,** హైదరాబాద్‌లోని వాసవి ఇంజినీరింగ్ కాలేజీలో బి.ఇ. పూర్తిచేసి ప్రస్తుతం డెలాయిట్‌లో పనిచేస్తున్నారు. ఆమె 2021-22 సంవత్సరానికి యుఇయస్ఐ-టియస్ ఈసీలో స్టూడెంట్ మెంబర్‌గా ఉన్నారు.



## నీ తరాన్ని ఆదుకో

– రవి కుమార్

ఇయు విద్యార్థిగా ఉండడం ఒక గొప్ప భాగ్యం. రక్షింపబడి, నీతిమంతునిగా ప్రకటింపబడిన నీ ద్వారా నీ తోటి విశ్వాస విద్యార్థులను, ప్రస్తుత విద్యార్థి సమూహాన్ని, కాలేజి మరియు యూనివర్సిటీని ప్రభావితం చేయాలనేది దేవుని ఉద్దేశ్యం. ఇప్పటి విద్యార్థి తరాన్ని కాపాడుటకు 5 ముఖ్యమైన మార్గాలు.

**1. సంతోషముగా జీవించు**

దేవుడు నిన్ను అమితంగా ప్రేమిస్తున్నాడు. కేవలం దేవుని చేత తీవ్రంగా ప్రేమించబడిన వ్యక్తిగా నిన్ను నీవు నిర్వచించుకో, అదే నీ నిజమైన గుర్తింపు, ప్రతి ఇతర గుర్తింపు కేవలం భ్రమ మాత్రమే. నీవు ప్రశంసించబడ్డావు, నీవు చాలా ప్రత్యేకమైన వ్యక్తివి, నీవు తెలివైన వ్యక్తివి. నీవు మంచివాడవు, నీవు ముఖ్యమైనవాడవు.



నీవు దేవునికి కావాలి మరియు ఇతరులకూ కావాలి. ఈ తరంలో నీవు ఎదుర్కొంటున్న ప్రతి ఒత్తడిని జయించు. లోకం మరియు బైబిలు, జీవితాన్ని నిర్వచించడంలో ఉన్న తేడాను గమనించు.

**లోకము**

1. నిన్ను నీవు నమ్ముకో అంటుంది
2. నీవు ఒక అద్భుతానివి
3. నీవు ఏదైనా సాధించగలవు
4. నీవు ఎంత అద్భుతంగా ఉన్నావో పరిశోధించి తెలిసికో
5. నీవు నీ వైఖరిని మార్చుకోవాలి అంతే
6. నీవు దేవునితో సమానం
7. నిన్ను నీవు తక్కువగా చూసికోవడం పాపం

**బైబిలు**

1. దేవుని నమ్ముకో అంటుంది
2. నీవు ఒక పాపివి, పశ్చాత్తాపం లేకపోతే నశిస్తావు
3. దేవునిని నీ కొరకై పని చేయనివ్వు
4. దేవుడు ఎంత గొప్పవాడో పరిశోధించి తెలిసికో
5. నీకు హృదయ మార్పు అవసరం
6. దేవుడు ఒక్కడే, ఆయన నిన్ను సృష్టించాడు
7. నిన్ను నీవు గొప్పగా చూసికోవడం పాపం

దేవుని మీద ఆధార పడుచూ, ఆయనిచ్చిన విలువైన జీవితాన్ని సంతోషముగా జీవించు.

**2. ప్రత్యేకముగా జీవించు**

ఒక స్పష్టమైన ఉద్దేశ్యంతో జీవించాలి. దేవుడు చెప్పేదేమిటో తెలిసికోవాలి. దేవుడు ఎలా చూస్తాడో అలాగే చూడాలి (ఎఫెస్సీ 3:17-18). దేవుడు ప్రేమించే వారిని/వాటిని ప్రేమించాలి (1 సమూ 16:7). నీ జీవితం ద్వారా ఇతరులకు దేవుని వ్యక్తిత్వాన్ని కనుపరచాలి (యెషయా 58:6-8). నీ మాట, జీవిత విధానం, చదువు, నీ స్నేహం మరియు నీ విశ్వాసం ఇతర విద్యార్థులకు గొప్ప మాదిరిగా ఉండాలని దేవుని ఉద్దేశ్యం (1 కొరింథి 6:19-20). ఆత్మీయ జీవితంలో ఎదుగుదల, చదువుల్లో విజయం సాధించడం మరియు పరిచర్యలో చురుకుగా పాల్గొనడం అను ముఖ్యమైన విషయాలకు నిన్ను నీవు అప్పగించుకో, వాటి కొరకై ప్రయాసపడు.

**3. ప్రత్యేకముగా సంధించు**

రక్షణ లేని విద్యార్థుల అవసరాలు వేరుగా ఉన్నాయి. వాటిని గ్రహిస్తూ వారికి దేవుని పరిచయం చేయాలి.


**ఎ) వారి గుర్తింపు మార్చబడినది**

దేవుని స్వరూపంలో చేయబడినామను సంగతి తెలియక నటించడం ప్రారంభించారు. ఇతర విద్యార్థుల వలె, మంచి పేరు పొందిన వ్యక్తుల వలే జీవించడానికి ప్రయత్నం చేసి ఓడిపోతున్నారు. విజయం అనే మార్గంలో నడువలేక అలసి పోతున్నారు.

**బి) వారి జీవితం నకిలీ జీవితం**

అబద్ధపు ఆనందం, అబద్ధపు విజయం, అబద్దపు ప్రేమ, అబద్ధపు ఘనత మొదలగు వాటితో విసిగి పోతున్నారు.

కాని, ప్రేమ ఒక వస్తువు కాదు, ప్రేమ యేసు అను ఒక వ్యక్తిత్వం. ఆయన ప్రేమా స్వరూపి. సంతోషం కూడా ఒక వస్తువు కాదు, క్రీస్తే నిజమైన సంతోషం. జీవితం కూడా ఒక వస్తువో లేక తాత్కాలిక విషయమో కాదు, క్రీస్తే జీవితమునకు మూలం. క్రీస్తే సత్యం. ప్రతి మానవునికి అవసరమైనది – క్రీస్తుతో నిజమైన మరియు శాశ్వతమైన సంబంధం. వారికి క్రీస్తును ఒకే ఒక జవాబుగా పరిచయం చేయాలి. నిజానికి " దేవుడు లేకుండా మనిషి సంతోషంగా జీవించలేడు, హింసాత్మకంగా ప్రవర్తిస్తాడు మరియు తన కోరికలను అదుపు చేసుకోలేడు. దేవుడు లేని జీవితం పదును లేని పెన్సిల్ లాంటిది" అని బిల్లీ గ్రహం అన్నాడు.



**4. ఆసక్తితో నడిపించు**

తోటి విశ్వాస విద్యార్థులు కూడా అనేక విషయాల్లో దేవుని ఉద్దేశ్యాలను, ఏర్పాటును గ్రహించలేక ఇబ్బంది పడుచున్నారు. లోకంతో తమ్మును తాము పోల్చుకొంటూ నిరుత్సాహంతో జీవితాన్ని కొన సాగిస్తున్నారు. వారిని పెంచడం నీ బాధ్యతేనని గుర్తించు.

- దేవుని గొప్పతనాన్ని వారికి గుర్తు చేయి (సామెతలు 8:13, యెషయ 6:1-6)
- క్రీస్తులో వారికున్న స్థానమేమిటో గ్రహించేలా

చూడు (2 కొరింథీ 5:17, యెష 62:2, కీర్తన 100:3)

- యేసు యొక్క కృప మరియు ప్రేమ లను వివరించు (2 కొరింథీ 5:14, 8:7-9, 1 యోహాను 3:1-4, 4:9-11)
- క్రీస్తులో మనకున్న ఆశీర్వాదాలను వివరించు (రోమా 8:34, 2 కొరింథీ 9:8, 10:4-5, ఎఫెస్సీ 1:3)
- దేవుని వాగ్దానాలను వివరించు (యెషయా 41:10, మత్తయి 6:33, 28:20, హెబ్రీ 13:5-6, 2 పేతురు 1:3-4)
- విధేయత ఫలితాలను నిర్ధారించు (కీర్త 1:1-3, 37:5-6, సామెతలు 3:5-6, లూకా 11:28, యోహాను 13:17, గలతీ 6:7-8)
- అవిధేయత యొక్క పరిణామాలను సూచించు (సామెతలు 5:22-23, 6:32-33, 7:22-23, 13:15, 16:5, 29:1)
- సరైన విలువలు మరియు ప్రాధాన్యతలను ఎలా ఎంపిక చేసికోవాలో వివరించు (సామెతలు 15:16-17)
- వారిపై నీ కున్న వ్యక్తిగత శ్రద్ధ, ప్రేమను వ్యక్తపరచు (ఫిలిప్పి 1:3-8, 2:17, 4:1; 1 థెస్స 2:8,19, 3:1-2)

### 5. ఆసక్తితో దేవుని సేవించు

పరిచర్యలో నీ బాధ్యతను సంతోషంగా నిర్వర్తించు. నీ తలాంతులను, వరాలను పరిచర్యలో వినియోగించు. దేవుని చేతిలో గొప్ప పాత్రవని గుర్తుంచుకో. నీ యౌవ్వన జీవితాన్ని పరిచర్యలో అర్పణగా అర్పించు. నీలాంటి విశ్వాసులను తన పని కొరకు ఉపయోగించుకోవడం దేవుని పద్ధతి. వ్యక్తిగతంగా సువార్త పనిచేయడం, భారంగా పరిచర్య కొరకు ప్రార్థించడం, ఎంతో ప్రేమను తోటి వారి పట్ల చూపించడం, మొదలగు వాటి వలన నీ దేవుని నీవు సంతోషపరచగలవు.

పరిపూర్ణుడు, స్వచ్ఛమైన, బలమైన, జ్ఞానమైన, ప్రేమగల, నమ్మకమైన దేవుడు మనకున్నాడు, ఆయన నీ జీవితం ద్వారా అద్భుతమైన, శాశ్వతమైన పనులను చేయాలనుకుంటున్నాడు. అందుకు ఆయన నీకు విలువైన యుఇయస్ఐ పరిచర్యను ఇచ్చాడు.

**రవి కుమార్,** స్టాఫ్, హైదరాబాద్

✦✦✦✦✦✦✦✦

## SPICON 2022

**Theme: ప్రకటించుము ... ప్రయాసపడుము ... ఫలియించుము - 2 తిమోతి 4:2**

| REGION | DATES | VENUE | KEYNOTE | EXPOSITION | DEVOTION |
|---|---|---|---|---|---|
| CENTRAL TELANGANA | 7th – 9th OCT, 2022 | SEVA BHARAT, JODIMETLA /GHATKESAR | Mr.SUNEEL KUMAR, HYERABAD | Mr.KODANDRAM, HYDERABAD | Dr.P.SIRAJ, VIJAYAWADA |
| NORTH TELANGANA | 1st – 4th OCT, 2022 | HAVEN OF HOPE, MANCHERIAL | TO BE CONFIRMED | Mr.R PRABHU DAS, TENALI | Mr.KJS BABU RAO, CUDDAPAH |
| EAST TELANGANA | 4th – 7th OCT, 2022 | To be confirmed | Mr.T.DAVID, WARANGAL | Mr. SUDHAKAR MONDITHOKA, HYDERABAD | Mr.M.KRISHNAIAH, HYDERABAD |
| WEST TELANGANA | 1st - 4th OCT, 2022 | STUDY CENTER, JINNARAM | Mr.A.J. ANAND RAJ | Mr.ROOSEVELT BABU, NARASARAOPETA | Mr.STANLEY JONES, MANCHERIAL |
| SOUTH TELANGANA | 1st - 4th OCT, 2022 | DONBOSCO ACADEMY, NALGONDA | Mrs. K. VALLIPADMA, KODAD | Mr. JOHN SUKUMAR, NIZAMABAD | Mr. B M JOSEPH, MARKAPURAM |

# ఇ.స్టాన్లీ జోన్స్



## 1884 -1973

– రూత్ వినయ్

ఇ.స్టాన్లీ జోన్స్ అమెరికా దేశానికి చెందిన ఒక క్రైస్తవ మిషనరీ, వేదాంతవేత్త మరియు రచయిత. విద్యావంతులైన తరగతులకు(educated classes) భారత ఉపఖండం అంతటా ఆయన చేసిన మతాంతర ఉపన్యాసాలు (interreligious lectures) చిరస్మరణీయమైనవి. ఆయన "బిల్లీ గ్రాహం ఆఫ్ ఇండియా"గా పరిగణించబడ్డాడు. ఆయన రచించిన 'ది క్రైస్ట్ ఆఫ్ ది ఇండియన్ రోడ్' 1925లో ప్రచురించబడిన తర్వాత ప్రపంచవ్యాప్తంగా మిలియన్ కాపీలు అమ్ముడయ్యాయి. అతడు క్రైస్తవ ఆశ్రమ ఉద్యమ స్థాపకుడుగా కూడా గుర్తించబడతాడు. 1938లో టైమ్ పత్రిక జోన్స్‌ను "ప్రపంచంలోని గొప్ప క్రైస్తవ మిషనరీ"గా పేర్కొంది.

### బాల్యం మరియు రక్షణానుభవం

స్టాన్లీ జోన్స్ జనవరి 3, 1884న బాల్టిమోర్, మేరీల్యాండ్‌లో జన్మించాడు. జోన్స్ తన బాల్యం ప్రత్యేకంగా చెప్పుకోదగినది కాదని భావించేవాడు. అతను బాల్టిమోర్ పాఠశాలల్లో చదువుకున్నాడు. బాల్యంలో అతడు తన తల్లి మరియు తాతగారి మతపరమైన అనుభవాలతో ప్రభావితమయ్యాడు. 15 సంవత్సరాల వయస్సులో, అతను మొదట దేవుని గురించి తెలుసుకున్నాడు. రెండు సంవత్సరాల తర్వాత 1901లో, అతను తన స్థానిక చర్చిలో సువార్త ఆహ్వానానికి ప్రతి స్పందించాడు. రక్షణానుభవంలోని నిజమైన సంతోషాన్ని కనుగొన్నాడు. 1907లో కెంటకీలోని ఆస్బరీ కాలేజ్, విల్మోర్ నుండి పట్టభద్రుడయ్యే ముందు సిటీ కాలేజీలో న్యాయశాస్త్రం అభ్యసించాడు.

### భారతదేశానికి మిషనరీగా పిలుపు


జోన్స్ హెన్రీ క్లే మోరిసన్ అనే సువార్తికుడు బాల్టిమోర్‌లోని మెథడిస్ట్ చర్చిలో సమావేశాలు నిర్వహిస్తున్నాడు. జోన్స్‌ను అతని ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. మొదటి అస్బరీ పునరుజ్జీవనం క్యాంపస్‌ను మరియు విల్మోర్ పట్టణం మొత్తాన్ని తాకింది. అక్కడ జోన్స్ తాను పరిశుద్ధాత్మ యొక్క నింపుదలను అనుభవించానని ప్రకటించాడు. అతను మరియు అతని క్లాస్‌మేట్స్‌లో నలుగురైదుగురు తమ గదిలో ప్రార్థనలు చేస్తున్నప్పుడు, అతని జీవితాన్ని మార్చే విధంగా పరిశుద్ధాత్మ వారినందరినీ నింపినట్లు అతను భావించాడు. ఇది అతనికి కొత్త పెంతెకోస్తు అనుభవంగా అనిపించింది మరియు అతని జీవితంలో ఆ క్షణాలు అత్యంత

నిర్మాణాత్మకమైనవిగా మారాయి. అతను అమెరికాలో సువార్తికుడుగా ఉండేందుకు ఒక విశ్వసనీయ స్నేహితుడి నుండి లేఖ కూడా అందుకున్నాడు. అదే సమయంలో అతనికి మెథడిస్ట్ మిషన్ బోర్డు నుండి భారతదేశానికి మిషనరీగా వెళ్ళమని లేఖ వచ్చింది. జోన్స్ ప్రార్థించాడు మరియు " భారతదేశానికి వెళ్ళు" అని ఒక స్పష్టమైన స్వరం వినిపించింది. అతను 1907లో మెథడిస్ట్ ఎపిస్కోపల్ చర్చి యొక్క బోర్డ్ ఆఫ్ మిషన్స్ క్రింద భారతదేశంలో మిషనరీ సేవకు పిలిచినప్పుడు అతను అస్బరీ కళాశాలలో అధ్యాపకునిగా ఉన్నాడు.

నవంబర్ 3, 1907న, జోన్స్ సెమినరీ శిక్షణకు తక్కువ డబ్బుతో ఇంగ్లాండ్‌కు వెళ్లే S.S. విక్టోరియాలో బయలుదేరాడు. ఇంగ్లండ్ నుండి అతను భారతదేశానికి ప్రయాణించి, బొంబాయి (ముంబై) చేరుకుని, ఆపై రైలు ద్వారా ఉత్తరాన లక్నోకు చేరుకున్నాడు. అప్పటికి అతని వయస్సు 23. జోన్స్ ఇంగ్లీష్ మాట్లాడే లాల్ బాగ్ మెథడిస్ట్ చర్చిలో నియమించబడ్డాడు. తరువాతి ఎనిమిది సంవత్సరాలు (1907-1915) వరకు అక్కడ పరిచర్య చేశాడు. దళితులు మరియు అట్టడుగు వర్గాలతో కలిసి పనిచేయడం ప్రారంభించాడు. అతను భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చాలా మంది నాయకులకు సన్నిహిత మిత్రుడు అయ్యాడు మరియు అతడు మతాంతర కార్యకలాపాలకు ప్రసిద్ధి చెందాడు. శాంతియుతంగా ప్రజలందరూ జీవించాలని బోధించేవాడు.

## దేవునిచే నిర్ణయించబడిన దంపతులు

మాబెల్ లాసింగ్ 1904లో 400 పౌండ్ల పుస్తకాలతో న్యూయార్క్ నుండి భారతదేశానికి బయలుదేరారు. ఆమె క్రీస్తు కొరకు మిషనరీగా పరిచర్య చేయాలనే దృఢ సంకల్పం గల క్రైస్తవురాలు. ఆమె మంచి ఉపాధ్యాయురాలు మరియు భాషావేత్తగా పేరు తెచ్చుకోవడం మినహా ఆమె తనతో ఇంకేమీ తెచ్చుకోలేదు. ఆమె 26 సంవత్సరాల వయస్సులో బొంబాయికి చేరుకుంది. 1908 చివరిలో, ఆమె నాడీ బలహీనతతో బాధపడుతున్న మిషనరీ టీచర్‌ను భర్తీ చేయడానికి లక్నోలోని ఇసాబెల్లా థోబర్న్ కాలేజీకి పంపబడింది. లాల్ బాగ్ చర్చికి హాజరవడం ప్రారంభించిన లాసింగ్ వెంటనే జోన్స్‌ను కలిసింది. ఆమె ఆర్గాన్ ను ఎంతో శ్రావ్యంగా వాయించేది. ఆమె "ప్రపంచంలోని అత్యంత మధురమైన అమ్మాయి" అని జోన్స్ భావించాడు.



జోన్స్ మరియు లాసింగ్ ఫిబ్రవరి 1911లో బొంబాయిలో వివాహం చేసుకున్నారు మరియు కరెంటు, నీటి సరఫరా కూడా లేని సీతాపూర్‌కు వెళ్లారు. తరువాతి 62 సంవత్సరాలు, వారు భారతదేశంలో మరియు వెలుపల పనిచేశారు. మాబెల్ తన భర్త ప్రపంచవ్యాప్త బోధనకు వెళ్ళుటలో ఎంతో సహకరించేది. వారిది అద్భుతమైన జంట. ఇద్దరూ దేవునిచే పిలువబడ్డారు మరియు ప్రతి విషయంలో ఆయనను అనుసరించాలని నిర్ణయించుకున్నారు.

మాబెల్, స్టాన్లీకి మద్దతు ఇచ్చినప్పటికీ తన సొంతంగా కూడా పరిచర్యను ప్రారంభించింది. ఆమె బాలుర కొరకు పూర్తిగా మహిళలచే నిర్వహించబడే ప్రాథమిక పాఠశాలను తెరచింది. అప్పటి సమాజంలో స్త్రీలు బాలురకు బోధించే సంప్రదాయం లేదు. కాని ఆమె దేవునిపై ఆధారపడి ముందుకు సాగింది. పాఠశాల అంచనాలను మించి పేరు ప్రఖ్యాతలు పొందింది. ఇది ఎంతో శ్రేష్ఠమైన పరిచర్య అని స్టాన్లీ మాబెల్‌ను ప్రశంసించేవాడు. స్టాన్లీ మరియు మాబెల్‌లతో ఉత్తరప్రత్యుత్తరాలు జరిపిన మహాత్మా గాంధీ కూడా ఆ విజయాన్ని మెచ్చుకున్నారు.

## పరిచర్యలో అభివృద్ధి- అనారోగ్య సమస్యలు

1911 చివరి నాటికి, జోన్స్ మరింత క్రమంగా బోధించడం ప్రారంభించాడు మరియు గణనీయమైన ఫలితాలను చూడటం

ప్రారంభించాడు. అతని భారతీయ స్నేహితులు తమ 330 మిలియన్ల హిందూ దేవుళ్ళలో ప్రేమించేవారు ఒక్కరూ లేరని అనేవారు. జోన్స్ తన దేవుని ప్రేమ సందేశాన్ని వారితో పంచుకునేవారు. విశ్రాంతి లేని పరిచర్య బాధ్యతలు తరచూ అతనిని అనారోగ్యానికి గురిచేసేవి. అతను భారతదేశం అంతటా మరియు పొరుగు దేశాలలో బోధించేవాడు. తరచుగా వ్యాధులు, పాములు, తేళ్లు మరియు వేసవి తాపంచే పీడించబడేవాడు.

మాబెల్ అతని దీర్ఘకాల ఎడబాటును కూడా ఎదుర్కొనేది. మరియు స్టాన్లీ ఆమె అంతర్గత బలం గురించి ప్రేమగా ఇలా అనేవాడు: "కొంతమంది స్త్రీలు అలాంటి సర్దుబాటు మరియు త్యాగం కోసం సన్నద్ధమై ఉంటారు". వారి ఏకైక సంతానం యూనిస్ 1914 ఏప్రిల్ 29న జన్మించింది. ఆమె జనన సమయంలో స్టాన్లీ దూరప్రదేశంలో ఉండవలసి వచ్చింది. స్టాన్లీ తన భార్య మరియు కుమార్తెకు దూరంగా ఎక్కువ సమయం గడిపాడు. మొదటి ప్రపంచ యుద్ధం జూన్ 1914లో ప్రారంభమైంది, మరియు వెంటనే గ్రేట్ బ్రిటన్ జర్మనీపై యుద్ధం ప్రకటించింది. యుద్ధ ప్రభావంతో ఆహార కొరత మరియు పెరిగిన ధరలు వంటి సమస్యలు వచ్చాయి. అక్టోబరు 1914లో అపెండిక్స్ సంబంధించిన తీవ్రమైన అనారోగ్యంతో జోన్స్ లక్నో ఆసుపత్రిలో చికిత్స పొందాడు.

జోన్స్ పరిచర్య ప్రారంభంలో సువార్తకు దాదాపు అన్న ద్వారాలు వినియోగించేవాడు. అతను సాయంత్రం వేళల్లో భారతీయ అధికారులు మరియు న్యాయవాదుల టెన్నిస్ క్లబ్‌కు కూడా వెళ్ళేవాడు. ప్రారంభంలో ఒక హిందూ న్యాయమూర్తి ఇలా అడిగాడు "మీరు తక్కువ కులాల వారి వద్దకు మాత్రమే ఎందుకు వెళతారు? మీరు మా దగ్గరకు ఎందుకు రారు?" ఉన్నత కులాల వారు అతన్ని మిషనరీగా కోరుకోవడం లేదని జోన్స్ భావించేవాడు, కానీ అతను "సరైన మార్గంలో" వచ్చినట్లయితే, వారు నిజంగా అతన్ని కోరుకుంటున్నారని న్యాయమూర్తి జోన్స్‌కు తెలియజేశారు. ఆ మాట అతని హృదయంలో నిలిచిపోయింది. అగ్రవర్ణాలకు పిలుపు సరైనదే అనిపించింది.

ఆ తరువాత కొంతకాలం అతడు ఆధ్యాత్మిక సంక్షోభాన్ని ఎదుర్కొన్నాడు. "శారీరక కృంగుదల అతనికి ఆధ్యాత్మిక పతనాన్ని తెచ్చిపెట్టింది". అతని శరీరం ఇకపై వ్యాధిని నిరోధించలేక పోయింది మరియు అతని నాడీ పతనం కొనసాగింది. కొన్నిసార్లు బోధించేటప్పుడు అతని మనస్సు ఖాళీగా ఉండి సిగ్గుపడి మరియు కలవరపడి కూర్చోవలసి వచ్చేది. చివరికి మిషన్ వారు జోన్స్ మరియు మాబెల్ ముందస్తు సెలవుపై అమెరికాకు వెళ్లాలని ఆదేశించారు. సెలవు కాలంలో మిషనరీ చిరునామాలను వారు రూపొందించారు. అతను తన పిలుపును నెరవేర్చడానికి అవసరమైన విద్యా శిక్షణ లేనట్లుగా భావించి ప్రిన్స్‌టన్ సెమినరీలో చదువుకున్నాడు. అక్కడ అతను జపాన్‌కు చెందిన క్రైస్తవ నాయకునిగా మారిన తోటి విద్యార్థి తోయోహికో కగావాను కలిశాడు. ఇరవై ఐదు సంవత్సరాల తరువాత వారి లోతైన మరియు శాశ్వత స్నేహం జపాన్‌తో యుద్ధాన్ని దాదాపుగా నివారించింది.

## భారతదేశానికి తిరిగి వచ్చిన జోన్స్ దంపతులు – ఆశ్రమ స్థాపన

జోన్స్ దంపతులు 1917 ఏప్రిల్‌లో భారత దేశానికి తిరిగి వచ్చారు. జోన్స్ ఆరోగ్యం ఇంకా కుదుటపడలేదు మరియు కోలుకోవడానికి పర్వతప్రాంతాలకు వెళ్లారు. అతనికి శరీరం, మనస్సు మరియు ఆత్మలో స్వస్థత అవసరం. ఈ చీకటి సమయంలో, అతను లక్నోలోని సెంట్రల్ మెథడిస్ట్ చర్చికి పరిశుద్ధాత్మ ద్వారా నడిపించబడ్డాడు.

అతను అక్కడి బిషప్‌కు తన రాజీనామాను అందజేశాడు. తాను మిషనరీ సువార్తికుడుగా పిలవబడ్డాడని మరియు కొంతమంది కలిగించిన అసౌకర్యానికి మరియు వారు చూపించిన శతృత్వానికి కూడా రాజీనామా చేశానని వారికి చెప్పాడు.

క్రైస్తవేతర విశ్వాసాలపై దాడి చేసే సువార్త ప్రచారానికి సంబంధించిన పాత విధానాలను జోన్స్ అంగీకరించలేదు. జోన్స్ తన మొదటి పుస్తకం 'ది క్రైస్ట్ ఆఫ్ ది ఇండియన్ రోడ్'లో విపులంగా వివరించారు. ఇది ప్రపంచవ్యాప్తంగా మిలియన్ కాపీలు అమ్ముడైంది. జోన్స్ దినచర్య ఈవిధంగా ఉండేది: ప్రయాణం చేయడం, వేలాది మందికి బోధించడం మరియు రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లను

నిర్వహించడం. అక్కడ భారతీయ మేధావులు అతనితో కూర్చుని, వారి మతం గురించి వారికి అర్థమయ్యేవిధంగా పంచుకునేవారు. సగానికి పైగా క్రైస్తవేతరులే పాల్గొనేవారు. ఎవరూ మరొకరికి అంతరాయం కలిగించేవారు కాదు లేదా సవాలు చేసేవారు కాదు. జోన్స్ చివరిగా సువార్తను పంచుకునేవారు. తరచుగా సాయంత్రం జరిగే సువార్త కూటాలలో చాలామంది క్రైస్తవులుగా మారారు.

జోన్స్ తన ఆశ్రమ ఉద్యమాన్ని కూడా ప్రారంభించాడు. హిమాలయ పర్వత ప్రాంతంలోని సత్ తాల్ వద్ద, గాంధీ మరియు భారతీయ కవి



ఠాగూర్ నుండి అతను నేర్చుకున్న అనుభవాలతో దానిని నడిపించాడు. తేడా ఏమిటంటే, ఆశ్రమానికి మార్గనిర్దేశం చేసే గురువు యేసు ప్రభువు. 1928లో జోన్స్ మెథడిస్ట్ జనరల్ కాన్ఫరెన్స్‌కు ప్రతినిధిగా కాన్సాస్ నగరానికి వెళ్లారు. ఆ సమావేశం బిషప్‌ను ఎన్నుకోవడంలో ప్రతిష్టంభనకు చేరుకుంది కాని వారు అతనినే ఎన్నుకోవడం జోన్స్‌కు చాలా ఆశ్చర్యం కలిగించింది.

**వివిధ దేశాల నాయకులతో సంబంధాలు**

1930 మార్చిలో, ఉప్పుపై బ్రిటిష్ గుత్తాధిపత్యాన్ని నిరసిస్తూ గాంధీ తన ప్రసిద్ధ ఉప్పు సత్యాగ్రహాన్ని ప్రారంభించారు. భారతదేశం స్వాతంత్ర్యం పొందే వరకు తన ఆశ్రమానికి తిరిగి రానని శపథం చేశాడు. జోన్స్ అలహాబాద్‌లోని భారత జాతీయ కాంగ్రెస్‌ను సందర్శించి, ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూను కలిశారు.

ఈ సమయంలో అతను దూర ప్రాచ్యంలో కూడా విస్తృతంగా ప్రయాణిస్తున్నాడు. అతను చియాంగ్ కై-షేక్‌తో సహా చైనా నాయకులతో సమయం గడిపాడు. జోన్స్ యొక్క భక్తి పుస్తకాలు ప్రతిరోజూ వారు చదివినట్లు నివేదించబడింది. రష్యాలో కొంతకాలం నివసించిన జోన్స్, కమ్యూనిజాన్ని కూడా పరిశోధించడానికి సహాయపడింది. అతను ఎక్కువగా సువార్తలలోని ప్రధాన సందేశాన్ని దేవుని రాజ్యంగా గుర్తించాడు; మార్క్సిజంతో దీనికి ఉమ్మడిగా ఏదైనా ఉందా అని అతను పరిశోధించాడు. ఈ ప్రశ్న అతనిని దశాబ్దాలుగా వేధించింది. చివరికి అతను "నజరేత్ మానిఫెస్టో" రాయడానికి దారితీసింది, దీనిలో కార్ల్ మార్క్స్ కాదు జీసస్ కథానాయకుడు. దేవుని రాజ్యం ఎప్పుడూ సాధారణ ప్రపంచ సోదరభావం కాదుగాని అది దృఢంగా క్రీస్తు-కేంద్రంగా ఉందని జోన్స్ నమ్మేవాడు.

యూనిస్ మిషనరీ జిమ్ మాథ్యూస్‌ను వివాహం చేసుకుంది. రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో, స్టాన్లీ యునైటెడ్ స్టేట్స్ అంతటా బోధించేటప్పుడు మాబెల్ యూనిస్ మరియు జిమ్‌లతో కలిసి భారతదేశంలోనే ఉన్నారు; గ్రేట్ బ్రిటన్ అతనికి యుద్ధం ముగిసే వరకు భారతదేశానికి తిరిగి రావడానికి వీసాలు నిరాకరించింది. అతను బ్రిటిష్ పాలనకు సంబంధించి నిష్పక్షపాతంగా ఉంటూ తాను భారతదేశానికి అనుకూలమని నమ్మాడు. 1941లో జపాను దేశపు ఎంబసీలోని జోన్స్ మరియు అతని స్నేహితులు, కగావా ద్వారా విజ్ఞప్తి చేయబడి, ప్రెసిడెంట్ రూజ్‌వెల్ట్‌ను మరింత అవగాహన కోసం కోరుతూ చక్రవర్తి హిరోహిటోను ఉత్తరం వ్రాయమని డిసెంబరు 5న ఒక టెలిగ్రామ్ పంపాడు. అయితే విషాదకరంగా పెర్ల్ హార్బర్ దాడి తర్వాత చక్రవర్తి దానిని స్వీకరించలేదు. చక్రవర్తికి ఒక రోజు ముందుగానే టెలిగ్రామ్ అంది నట్లయితే అతడు దాడిని ఆపగలిగి ఉండేవాడు.

జోన్స్ వీసా చివరకు 1944లో పునరుద్ధరించ బడినప్పుడు అతను ప్రతి సంవత్సరం ఆరు నెలలు భారతదేశంలో ఉండాలని నిర్ణయించుకున్నాడు. జనవరి నుండి ఏప్రిల్ వరకు, అతను సువార్త సమావేశాలను నిర్వహించేవాడు మరియు మే మరియు జూన్ నెలల్లో అతను సత్ తాల్‌లో ఉండేవాడు. 1946లో మాబెల్ భారతదేశాన్ని శాశ్వతంగా విడిచిపెట్టింది.


**విశిష్టమైన సేవలు మరియు రచనలు**

1950లో డాక్టర్ స్టాన్లీ జోన్స్ భారతదేశంలోని

మొట్టమొదటి క్రిస్టియన్ సైకియాట్రిక్ సెంటర్ మరియు క్లినిక్‌కి నిధులు అందించారు. ప్రస్తుతం ఇది లక్నోలోని 'నూర్ మంజిల్ సైకియాట్రిక్ సెంటర్'గా



వైద్య సేవలను అందిస్తున్నది. భారతదేశం, ఆసియా, ఆఫ్రికా, యూరప్ మరియు అమెరికా నుండి వచ్చిన నిపుణులు వేలాది మంది రోగులకు ఈ క్రైస్తవ సంస్థలో సేవ చేస్తున్నారు. 1959లో డాక్టర్ స్టాన్లీ జోన్స్‌ను మెథడిస్ట్ మిషనరీ ప్రచురణ వరల్డ్ ఔట్‌లుక్ "మిషనరీ ఎక్స్‌ట్రార్డినరీ"గా పేర్కొంది. 1962లో, అతను భారతదేశంలో తన మిషనరీ పనికి నోబెల్ శాంతి బహుమతికి ఎంపికయ్యాడు. 1963లో డాక్టర్ ఇ. స్టాన్లీ జోన్స్ గాంధీ శాంతి పురస్కారాన్ని అందుకున్నారు. డాక్టర్. జోన్స్ మహాత్మా గాంధీకి సన్నిహిత మిత్రుడిగా మారారు మరియు గాంధీ హత్య తర్వాత అతని జీవితంపై జీవిత చరిత్రను రాశారు. ఆ జీవిత చరిత్ర పౌర హక్కుల ఉద్యమంలో "అహింస"కు తనను ప్రేరేపించిందని రెవ. డా. మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ పేర్కొన్నాడు. 1971 డిసెంబరులో తన 88 సంవత్సరాల వయస్సులో ఒక్లహోమా క్రిస్టియన్ ఆశ్రమానికి నాయకత్వం వహిస్తున్నప్పుడు డాక్టర్ స్టాన్లీ జోన్స్ గుండెపోటుతో బాధపడ్డారు. అయినప్పటికీ, అతను ఒక టేప్ రికార్డర్‌లో అతని చివరి పుస్తకం "ది డివైన్ యస్" ను వెలువరించారు




మరియు 1972 జూన్‌లో జెరూసలేంలో జరిగిన మొదటి క్రైస్తవ ఆశ్రమ ప్రపంచ కాంగ్రెస్ సదస్సులో అతడు వీల్ చైర్ నుండే బోధించాడు.

స్టాన్లీ జోన్స్ జనవరి 25, 1973న భారత దేశంలో మరణించాడు. అతడు రాసిన కొన్ని పుస్తకాలు, విక్టోరియస్ లివింగ్ మరియు అబండెంట్ లివింగ్ వంటివి అనుదిన ధ్యాన మాలికలుగా రూపొందించబడ్డాయి. 2009లో లక్నో పబ్లిషింగ్ ఎంపిక చేసిన ఉపన్యాసాల 15 గంటల ఆడియో సిరీస్ 'లివింగ్ అపాన్ ది వే' ను ప్రచురించింది. ది ఫౌండేషన్ ఫర్ ఇవాంజిలిజంలో ఉచితంగా వినడానికి ఉపన్యాసాలు కూడా యంపి3 ఆకృతిలో వెబ్‌సైట్ అందుబాటులో ఉన్నాయి.

## ముగింపు

జోన్స్ తన పరిచర్య విరమణ తర్వాత ఆఫ్రికాలో ప్రయాణించడం, యూరోపియన్ వలసవాదం నుండి స్వతంత్రంగా అభివృద్ధి చెందడం మరియు జాత్యహంకారానికి వ్యతిరేకంగా మాట్లాడటం మొదలగు కార్యక్రమాలతో తన పరిధిని విస్తరించాడు. అతను పబ్లిక్ మీటింగ్‌లలో ప్రసంగించడం మరియు ఆశ్రమాలను నడిపించడం కొనసాగించాడు. కొన్నిసార్లు రోజుకు నాలుగు మరియు ఐదు సార్లు మాట్లాడేవాడు. అతను వృద్ధాప్యంలో, మేరీ వెబ్‌స్టర్ వంటి స్నేహితులపై ఆధారపడ్డాడు అయినప్పటికీ అతను 89వ ఏట భారతదేశంలో మరణించేంత వరకు చురుకుగా ఉన్నాడు. సంఘం యొక్క మొదటి విశ్వాసం "యేసు ప్రభువు!" అనే సాధారణ ప్రకటన అని జోన్స్ తరచుగా ఆశ్రమాలకు గుర్తు చేసేవాడు.

అతను గొప్ప సమస్యలు ఎక్కడ ఉంటాయో ముందే ఊహించి వాటి గురించి మాట్లాడాడు. తరచుగా ప్రజల నుండి వ్యతిరేకత మరియు ఎగతాళిని ఎదుర్కొన్నాడు. అతను ఒక ప్రవక్త వలె జీవించాడు మరియు తన గౌరవాలను, శ్రమలను యేసుక్రీస్తు పాదాల వద్ద ఉంచాడు. ఈ అలుపెరగని విశ్వాస వీరుని జీవితం కావాలి మనందరికీ ఆదర్శం.

(పై వ్యాసం ఇంటర్నెట్ వనరుల నుండి సేకరించబడినది)

**రూత్ వినయ్,** గ్రాడ్యుయేట్, ప్రగతినగర్, హైదరాబాద్



కథానిక

# ఎదురు తెన్నులు

– చేగూడి శ్యామలా కృపారావ్

ఎదురుగా కళ్ళు మిరమిట్లు గొలిపే కాంతితో నేనెన్నడూ చూడని అత్యద్భుతమైన బంగారు పట్టణం... ఇదే పరలోక దేవుని పట్టణంగా అన్పించే విధంగా ఉంది... అన్పించడమే కాదు... నాకు కన్పిస్తున్నది... నిజంగా పరలోక పట్టణమే. నేను ద్వారాన్ని సమీపించగానే ఎవరో నాకోసం తలుపులు తెరుస్తున్నట్లు తెరుచుకున్నాయి. అందమైన తోటలు, సెలయేర్లు, బంగారు వీధులు, అద్భుతమైన సౌధాలు, అంతులేని ఆనందం. ఇక్కడే... ఇలా ఉండిపోతే ఎంత బావుండన్పించింది. అలా తేలిపోతున్నట్లు నడుస్తూ దేవుని ధనాగారాలన్నిటినీ చూస్తూ వెళ్తున్నాను. ఎన్నో... ఎన్నెన్నో అద్భుతమైన చిత్ర విచిత్ర వస్తువులు కనిపించాయి. రకరకాల కిరీటాలు, బంగారుతో చేయబడి వజ్ర వైడూర్యాలు పొదిగున్నాయి. మహిమా కిరీటాలు, జీవ కిరీటాలు, వాడబారని కిరీటాలు ఇవేనా! అన్పించాయి.

భూత, వర్తమాన భవిష్యత్ కాలములలో ఉండు
సర్వాధికారియు దేవుడునగు ప్రభువు
పరిశుద్ధుడు... పరిశుద్ధుడు... పరిశుద్ధుడు

అని పాడుతున్న శ్రావ్యమైన... మధురాతి మధురమైన కంఠస్వరాలు వీనులకు విందుగా వినిపిస్తున్నాయి. ఇవే మాటలు, పాటలు మళ్ళీ మళ్ళీ మానక పాడుతుంటే వింటున్న ప్రతిసారీ ఓ కొత్తదనం నూతనత్వం... ఎంత హాయిగా ఉంది. నేను గొంతెత్తి పాడుతూ ఆయన్ని మనసారా అరాధిస్తూ... నడుస్తున్నా....

ఉన్నట్టుండి నాకళ్ళు కాళ్ళు ఒక చోట ఆగినాయి.

"ఆలస్యంగా అందే ఆశీర్వాదాలు"

అని రాసి ఉందక్కడ. చాలా ఆశ్చర్యమనిపించింది. ఇంత అంతులేని సంపద ఉండగా... ఈ ఆలస్యం ఎందుకు అన్పించింది. తేరిపారి చూశానంతా... అక్కడ ఎన్నో ప్రార్థనలకు ఎన్నెన్నో దీవెనలు వరుసగా పేర్చబడి ఉన్నాయి. అక్కడ ఎవరూ నాకు వివరించకుండానే అర్థమవ్వసాగాయి. "సరైన సమయం" వచ్చినప్పుడు దేవుడు వాటిని పంపిస్తాడన్న మాట. ఆశీర్వాదాలందించే ఆయన ప్రేమకు, జ్ఞానానికి మితిలేదు. అది మన ఊహకందదు. మనుష్యులు ఆయన కృపా పంటను ఇంకా పచ్చగా ఉన్నప్పుడే కోసుకోవాలని ఉబలాట పడతారు. దేవుడైతే పరిపక్వత పొందేదాక కోసుకోనివ్వడు.

"నాయందు దయ చూపాలని ఆయన ఆలస్యం చేయుచున్నాడు" (యెషయా 30:18).

అయితే నా జీవితంలో నాకెదురైన ఆలస్యపు జవాబులకు ఆయన ప్రేమను శంకించి ఆయన్నెంతో పరితాపానికి గురిచేశాను. నాకు నిప్పంటుకున్నప్పుడు ... నాలోని పనికిమాలిన చెత్తంతా కాలిపోయేవరకు ఆయన చూస్తూవుంటే ఆయన ప్రేమను అర్థం చేసుకోకుండా, నేను కాలిపోతుంటే ఏమి పట్టించు కోడేంటి? అని ఉక్రోష పడ్డ రోజులు గుర్తొచ్చి... బాధతో నా కళ్ళ నుండి కన్నీళ్ళు జలజల రాలాయి. అవి తుడుచుకుంటూ, ఆయనను అర్థం చేసుకోలేని

అజ్ఞానాన్ని తలుచుకుంటూ కళ్ళు తెరిచా... అర్థమైంది అదంతా కలేనని. కలలాంటి నిజమని. నేను ఎక్కడో చదివిన విషయాలు నన్నెంతో ప్రభావితం చేసి కలలా దర్శనమిచ్చాయని అర్థమైంది.

* * * * * * *


"నీవు ఊరకనే ఉండి యెహోవా కలుగజేయు రక్షణను చూడు" అని నన్ను నడిపే నాయకుడు పలుమార్లు చెప్పినా, పటించుకోలేదు. ఎదురుగా ఎర్రసముద్రం వెనుక శత్రు సైన్యం. ఎటూ పోవడానికి లేదు. ముందు గొయ్యి వెనుక నుయ్యి. ఎలా ఊరుకోమంటావ్! నన్ను నేను కాపాడుకోవడానికి ఎమైనా చేయొద్దా ఏంటి? ఊరికే ఉంటే నా ప్రాణాలు పోతాయి. అప్పుడు సముద్రంలోకి దూకు దేవుడు నిన్ను కాపాడుతాడని సాతాను నా చెవిలో ఊదుతుంటాడు. భయంకరంగా గర్జిస్తూ పైపైకి లేచి పడుతున్న అలలను చూసి ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో, నా నాయకుడి మాటలు విని, ఊరికే ఉండాలని నిశ్చయించుకొన్నా... ఇంకేముంది నాకు బదులు దేవుడే రాత్రంతా కష్టపడ్డాడు. నాకోసం సముద్రాన్ని పాయలు చేసి సురక్షితంగా దాటించాడు. ఇలా చెప్పుకుంటూ పోతే ఒక్కటేమిటి? ఎన్నో సంగతులు, సందర్భాలు దేవుని "సరైన సమయాన్ని తెలియజేశాయి".

ఆయన "సరైన సమయం కొరకు కనిపెట్టడమే నా సరైన నిర్ణయం" అని తీర్మానించుకొన్నా. ఇప్పుడు ఆలస్యపు ఆశీర్వాదాల కొరకై నా ఈ ఎదురు తెన్నులు.

**చేగూడి శ్యామలా కృపారావ్, టీచర్ మరియు గ్రాడ్యుయేట్, ఎ.జి జోన్**

\+ \+ \+ \+ \+ \+ \+ \+

## ఆగష్టు'22 పజిల్ - గలతీయులకు (3 - 4 అధ్యాయాలు)



**అడ్డం**

1. ఏమి వెల్లడికాక మునుపు మనం ధర్మశాస్త్రమునకు లోనైన వారమైతిమి.
2. దీని గూర్చిన వాగ్దానం విశ్వాసం వలన మనకు లభించును.
5. ఏమి పరిపూర్ణమైనప్పుడు దేవుడు తన కుమారుని పంపెను?
6. మనం బాలురమై ఉన్నప్పుడు లోక సంబంధమైన దేనికి లోబడి దాసులమై యుంటిమి
8. దేవుడు విశ్వాసమూలంగా అన్యజనులను ఎలా తీర్చును? (కుడినుండి)
12. నేను మీ యొద్ద ఉన్నప్పుడు మాత్రమే గాక యెల్లప్పుడును మంచి విషయంలో ---- నుండుట యుక్తమే.
14. పౌలు గలతీయులను ఏమని సంబోధించాడు?
16. కుమారుడవైతే దేవుని ద్వారా ------
17. ----- అనునది అరేబియా దేశంలో ఉన్న సీనాయి కొండయే (కుడి నుండి)
18. గలతీయులయందు ఏమి ఏర్పడు వరకు వారి విషయమై పౌలుకు మరల ప్రసవ వేదన కలుగుచున్నది?
19. ధర్మశాస్త్రం విధించిన క్రియలకు సంబంధించిన వారు దేనికి లోనైయున్నారు?
20. ------ ఒక్కడే మధ్యవర్తి.

**నిలువు**

1. నీతిమంతుడు దేని మూలంగా జీవించును?
2. గలతీయులు మొదట ఎలా ఆరంభించిరి?
3. క్రీస్తు నొద్దకు మనలను నడిపించుటకు ధర్మశాస్త్రం మనకు ఏమి ఆయెను?
4. మనమును ----- వలె వాగ్దానమును బట్టి పుట్టిన కుమారులమై యున్నాం.
7. యేసు క్రీస్తు నందలి విశ్వాసములముగా, లేఖనం అందరిని ------- బంధించెను.
9. అబ్రాహాము దేవుని నమ్మెను. అది అతనికి ------ యెంచబడెను.
10. ధర్మశాస్త్రం దేవుని ------- లకు విరోధమైనదా? (క్రింద నుండి)
11. నా పిల్లలారా క్రీస్తు స్వరూపం మీయందేర్పడు వరకు మీ విషయమై మరలా నాకు ----- కలుగుచున్నది (క్రింద నుండి)
13. యూదుడని, గ్రీసు దేశస్థుడని లేదు... ఎవరీ యందు అందరూ ఏకంగా ఉన్నారు?
14. నీయందు అన్యజనులందరును ఆశీర్వదింప బడుదురు అని ఎవరికి దేవుడు ముందుగా సువార్త ప్రకటించెను?
15. యేసు క్రీస్తు నందు మీరందరు విశ్వాసం వలన ఏమైయున్నారు? (క్రింద నుండి)

**సునీత రవిబాబు, గ్రాడ్యుయేట్, మహబూబ్‌నగర్**




# స్వల్ప కార్యాలు గొప్ప విజయాలు

– డా. యం. వినీల

**చి**న్న చిన్న నీటి పాయల సముదాయం పెద్ద ప్రవాహమై నదిగా మారుతుంది. అలాగే జీవితంలో మనం వేసే ప్రతి అడుగు మన ప్రయాణంలో గమ్యం చేరడానికి ఎంతో ముఖ్యమైనది.

12 సంవత్సరాల వయసులో దేవుని పిలుపు గ్రహించి 19వ ఏట మిషనరీగా భారత దేశానికి వచ్చిన మదర్ థెరిసాకు పరిచర్య మొదలు పెట్టిన సమయంలో ఎటువంటి వనరులు లేవు. కానీ దేవునిపై అచంచలమైన విశ్వాసం, అయన ప్రేమను ఇతరులకు చూపాలనే ఆశ ఆమెను తన గమ్యం వైపుకు నడిపించాయి. ఎన్నో కోట్ల మంది జీవితాల్లో వెలుగును నింపి ప్రపంచానికే తల్లిగా పిలువ బడింది. చిన్నగా మొదలైన ఆమె సేవ ప్రపంచానికి మాదిరి అయ్యింది. నోబెల్ గ్రహీతగా నిలిచింది.

## స్వల్ప కార్యాలు

యెరూషలేములో రెండవసారి మందిర నిర్మాణం చేపట్టినప్పుడు కొందరు యూదులు దానిని సొలొమోను కట్టిన మందిర వైభవంతో పోల్చుకుని చాలా నిరుత్సాహపడ్డారు. రెండవ నిర్మాణం వారికి చాలా చిన్నదిగా, అందమైన అలంకారాలు లేనిదిగా కనపడింది.


కానీ దేవుని దృష్టిలో అది అల్పంగా లేదు (హగ్గయి 2:3, జెకర్యా 4:10). దేవుని కార్యాలు మనకు కొన్నిసార్లు అల్పంగా, స్వల్ప విధానాలతో ఆరంభమైనట్లుగా కనిపిస్తాయి. కానీ వాటి ఫలితం ఎంతో గొప్పగా ఉంటుంది.

దేవుడు మనకు అప్పగించిన పని చిన్నదిగా, ప్రాముఖ్యత లేనిదిగా కనిపించవచ్చు, నిరుత్సాహ పరచవచ్చు కానీ ఎంతటి మహా వృక్షమైనా చిన్న విత్తనం నుండే మొదలవుతుంది. సంఘంలో ఒక వ్యక్తి రక్షించబడినప్పుడు మనకు చాల స్వల్ప విషయంగా కనిపించవచ్చు. కానీ దాని వెనుక దేవుని అద్భుతమైన ప్రణాళిక ఉంది. త్రిత్వమై ఉన్న దేవుడు ఆ వ్యక్తి రక్షణ విషయంలో అద్భుతంగా పనిచేసిన తీరును మనం చూడవచ్చు. తండ్రి అయిన దేవుడు భూపునాదులు వేయక ముందే తన భవిష్యత్ జ్ఞానము చొప్పున ప్రణాళిక వేస్తే, కుమారుడైన క్రీస్తు ఈ లోకానికి వచ్చి, మానవుని పాప క్షమాపణ కోసం తన ప్రాణాన్ని అర్పించి, మరణాన్ని జయించి పునరుత్థానుడై తిరిగి లేచాడు. పరిశుద్ధాత్మ దేవుడు ఆ వ్యక్తికి రక్షణ విషయమై గ్రహింపునిచ్చి పవిత్రతలోనికి నడిపించాడు. అంతే కాకుండా ఆ

వ్యక్తి ముందున్న విశ్వాస ప్రయాణంలో అవసరమైన ప్రతి విషయాన్ని నేర్పిస్తూ, ఆయన స్వారూప్యంలోకి మారుస్తూ అతని రక్షణను క్రీస్తు రాకడ వరకు తన శక్తితో కాపాడుతున్నాడు. ఇన్ని లక్షల కోట్ల జనాభాలో ఒక వ్యక్తి రక్షింపబడడం మనకు చిన్న విషయం అనిపించవచ్చు కానీ దాని వెనుక ఇంత గొప్ప ప్రణాళిక ఉంది.

డేవిడ్ వుడ్ విద్యార్థిగా నబీల్ ఖురేషికి చేసిన వ్యక్తిగత సువార్త, స్నేహంతో మొదలయింది. నబీల్ రక్షించబడటానికి 4 సంవత్సరాలు పట్టింది. ఈ 4 ఏళ్లలో వారు అటు ఖురాన్‌ని ఇటు బైబిల్‌ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఆ సమయంలో డేవిడ్ ఒక వ్యక్తి కోసం ఇన్ని సంవత్సరాలా, ఎంత చెప్పిన వినడం లేదని విసుగు చెందలేదు. తన స్నేహాన్ని విడిచి పెట్టలేదు. ఫలితంగా నబీల్ రక్షించబడటం, 34 ఏళ్ల వయసులో కాన్సర్‌తో చనిపోయినప్పటికీ కొన్ని వేల మంది రక్షణకు కారణమవ్వడం మనం చూసాం.

దేవుడు మనకు అప్పగించిన పని ఏదైనా అది పరిచర్యలో, వృత్తిలో, కుటుంబంలో బాధ్యత అయినా




అంతగా గుర్తింపు లేనిది అనిపించినా అది దేవుని దృష్టిలో అల్పం కాదు చాలా ప్రాముఖ్యతతో కూడినదని మనం గ్రహించాలి. మనం ఆ పనిని నమ్మకంగా ఆయన మీద ఆధారపడుతూ చేసినపుడు చక్కని ఫలితాలను చూడగలం.

### అవాంతరాలు

విలియం కోల్గేట్ 19 సంవత్సరాల వయసులో సబ్బు తయారీ వ్యాపారాన్ని మొదలు పెట్టినప్పుడు నష్టం వచ్చి ఫ్యాక్టరీని అమ్మేయాల్సి వచ్చింది. కానీ రక్షించబడిన తరువాత తన స్నేహితుని ప్రోద్బలంతో ఇవ్వడం విషయంలో దేవునితో నిబంధన చేసుకుని అకుంఠిత విజయాన్ని సాధించారు. దేవునికి ఇచ్చే విషయంలో అనేకమందికి మాదిరిగా నిలిచారు. ఆ వ్యాపారం ఎలా విస్తరించిందో మనకందరికీ తెలుసు. కోల్గేట్ పేస్ట్ గురించి తెలియని వారుండరు అంటే అతిశయోక్తి కాదు.

అంతర్గతంగా మనలను వెనక్కు లాగే ఆలోచనలు, భయాలు, అభ్యంతరాలను దేవుని సహాయంతో అధిగమించగలగాలి. పరిస్థితులను ఉపయోగించుకొని మనలోని నైపుణ్యాన్ని, సామర్థ్యాన్ని పెంచగల సర్వశక్తిమంతుడైన దేవుడు మనకు తోడుగా ఉన్నాడన్న సంగతి విస్మరించకూడదు. ఆయన మీద ఆధారపడుతూ పని చేసినప్పుడు ఎలాంటి అవరోధాలనైనా అధిగమించగలం.

### ముగింపు

తేనెటీగలు ఒక్కొక్క పువ్వు నుండి సేకరించిన మకరందం నుండి ఎంతో రుచికరమైన తేనె తయారవుతుంది. ఇంటి నిర్మాణంలో ప్రతి ఇటుక ముఖ్యమైనదే. ఒకరికి సువార్త చెప్పటం, సహాయం చేయడం, ఇతరుల సమస్యల గురించి పట్టించుకొని వినడం, ఆదరణతో కూడిన మాట, ప్రోత్సహించడం, ధైర్యపరచడం, మన తలాంతులను దేవుని పనికోసం వాడటం ఇలా ప్రతి చిన్న విషయంలో మనం శ్రద్ధ వహించాలి. మనం చేసే పని చిన్నదైనా అత్యంత శక్తిమంతుడు, సర్వజ్ఞాని అయిన దేవుడు మనకు తోడుగా ఉన్నాడని, ఆయన మనకు సహాయం చేస్తున్నాడని గుర్తుపెట్టుకుని ముందుకు సాగుదాం. మనకు ఉన్న కొద్దిపాటి సమయాన్ని సద్వినియోగం చేసుకుందాం. ఆయన కొరకు గొప్ప విజయాలు సాధిద్దాం.

**డా. యం. వినీల,** డెంటల్ సర్జన్, బిహెచ్ఇఎల్ జోన్

# ప్రార్థనాంశాలు

## ఆగష్టు 2022

**ప్రార్థన యందు పట్టుదల కలిగియుండుడి - రోమా 12:12**

### స్టేట్ ఆఫీస్ & స్టడీ సెంటర్

స్టేట్ సెక్రటరీ: సహో.దాసరి రాజేష్, ఆఫీస్ అసిస్టెంట్: సహో.యం. గిద్యోను, అకౌంటెంట్: సహో.వై. ప్రసన్న కుమార్, మేనేజింగ్ ఎడిటర్: సహో.కె. జాన్ భూషణం, ఆఫీస్ అసిస్టెంట్: సహో.యస్‌కె. రహమతుల్లా, కేర్ టేకర్: సహో.సంజీవులు

### సెంట్రల్ తెలంగాణ

రీజినల్ కో-ఆర్డినేటర్ : సహో. బి. దేవరాజ్
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్ : హైదరాబాద్ - సహో. సిహెచ్.వి. కృష్ణమాచార్యులు
రంగారెడ్డి - సహో. జి. జోషి
స్టాఫ్ :
హైదరాబాద్- సహో.కె.గాబ్రియేల్ & సహోదరి నీతూ మస్సీ
హైదరాబాద్ -సహో.కె.రవికుమార్ & సహోదరి అరుణ కుమారి
రంగారెడ్డి-సహో.ఎ.అప్పారావ్ & సహోదరి సుజానా వెస్టన్
- సహో.సి.హెచ్. ప్రభాకర్
స్టాఫ్ ఆన్ ప్రొబేషన్ : వికారాబాద్ - సహో.బి.రామకృష్ణ

**సనత్‌నగర్:** క్రమంగా జరుగుతున్న ఇయు, ఇజియఫ్ బైబిల్ స్టడీస్‌ను బట్టి, బ్రదర్ విజయ్ కుటుంబం ఈ జోన్‌కు వచ్చినందుకు స్తుతించండి.

బ్రదర్ విజయ్ తండ్రి ఆరోగ్యం, విద్యార్థుల చదువు, ఆత్మీయ జీవితం కొరకు ప్రార్థించండి.

**ఎల్‌బి నగర్:** నూతన ఇయు కమిటీ ఏర్పాటు, జరిగిన ఇనాగురల్, కమల్ ఈనాక్, కీర్తన 10వ తరగతి పరీక్షలు మంచి మార్కులతో పాస్ అయ్యారు, ఎన్‌సి గార్ల్స్, అభి, హంసా హాస్టల్స్‌లో బైబిల్ స్టడీస్ ప్రారంభం, కామినేని హాస్పటల్‌లో కాంటాక్ట్స్ లభించినందుకు స్తుతించండి.

వార్షిక ప్రణాళిక అమలు, బైబిల్ స్టడీస్, యంపిసిలు, ప్రేయర్ వాక్స్ రెగ్యులర్‌గా జరుగునట్లు, గాస్పల్ ఈవెనింగ్స్, నూతన ఇజియఫ్ కమిటీ, బ్రదర్ మోహన్ బాబు సోదరి వివాహం, సిస్టర్ మేరీ శ్రీనివాస్ సుఖప్రసవం, బ్రదర్ సైదులు మరియు సిస్టర్ సౌజన్యాల వివాహం కొరకు ప్రార్థించండి.

**నాచారం:** దెబొరా ఫ్రాంక్లిన్ సీనియర్ ఇంటర్ పూర్తి చేసినందుకు, చరణ్ ఇంటర్ ఫస్ట్ ఇయర్, శ్యామల టెట్ క్వాలిఫై అయినందుకు, ఇజియఫ్ కమిటీ ఏర్పడినందుకు స్తుతించండి.

సింగిల్ గ్రాడ్యుయేట్స్ సిస్టర్ మేరి, బ్రదర్ కిరణ్‌ల కొరకు, సింగిల్ లేడీ గ్రాడ్యుయేట్స్ పరిచర్య నిమిత్తం ప్రార్థించండి.

**బిహెచ్ఇఎల్:** ఇజియఫ్ కుటుంబాలన్నిటికి ఇంతవరకు దేవుని భద్రతను బట్టి స్తుతించండి.

పరిచర్యలో దేవుని నడిపింపు, సహాయం, సువార్త పరిచర్య, ఇబియస్, బిబియస్, యంపిసిలు అర్థవంతంగా జరుగునట్లు, సింగిల్ గ్రాడ్యుయేట్స్, అందరికి ఆరోగ్యం, ఇజియఫ్ కమిటీ కొరకు ప్రార్థించండి.

**దిల్‌సుఖ్‌నగర్:** బ్రదర్ జాన్‌కు వల్డ్ విజన్ ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా ఉద్యోగం వచ్చినందుకు, భుజం నొప్పి నుండి బ్రదర్ రాజేష్‌కు స్వస్థత కలిగినందుకు స్తుతించండి.

సిస్టర్ ఉమాదేవి ఉద్యోగ ట్రాన్స్‌ఫర్, ఆరోగ్యం, పిల్లల ఆరోగ్యం కొరకు, ఇబియస్, బిబియస్, యంపిసిలు అర్థవంతంగా జరుగునట్లు ప్రార్థించండి.

**శంకరపల్లి:** బ్రదర్ మల్లేష్ ఇంటి శ్లాబ్ పని పూర్తయినందుకు స్తుతించండి.

బ్రదర్ మల్లేష్ ఇంటి పని పూర్తగునట్లు, పిల్లల చదువు కొరకు, డిస్క్‌లో ప్రాబ్లంతో బాధపడుతున్న బ్రదర్ యేసుదాస్ నిమిత్తం ప్రార్థించండి.

**ఉప్పల్:** గత సం॥మంతటిలో దేవుని నడిపింపు, ఇజియఫ్ కమిటీని బట్టి స్తుతించండి.

ఈ సం॥ పరిచర్య, మైగ్రేట్ స్టూడెంట్స్, నూతన కమిటీ భారంతో పనిచేయునట్లు, యంపిసిలు అర్థవంతంగా జరుగునట్లు, ఔట్‌గోయింగ్ విద్యార్థులు, కిడ్నిలో రాళ్ళతో బాధపడుతున్న బ్రదర్ సుదర్శన్ ఆరోగ్యం, సిస్టర్ శోభా దేవి ఆరోగ్యం, శారీరక నొప్పులు, షుగర్, బిపి కంట్రోల్ అవునట్లు, గ్రాడ్యుయేట్స్ పిల్లలకు సీజనల్ వ్యాధుల నుండి రక్షణ కొరకు ప్రార్థించండి.

**ఏయూ జోన్:** ఇజియఫ్ క్రమంగా జరుగుతున్నందుకు, నెరోలికి జూనియర్ ఇంటర్‌లో 98% మార్కులు వచ్చినందుకు స్తుతించండి.

మనీషా వీసా ఇంటర్వ్యూ, నెరోలి చదువు, చెయ్యి ఫాక్చర్ స్వస్థత, బ్రదర్ కళాధర్ నడుంనొప్పి, సిస్టర్ క్రాంతి రమేష్ ఆరోగ్యం, డిటి క్యాంప్ కొరకు ప్రార్థించండి.

**సన్‌సిటీ జోన్:** గాస్పల్ ఈవినింగ్‌ను బట్టి స్తుతించండి.

నూతన వార్షిక ప్రణాళిక, పరిచర్య, యుఇయస్ఐ దర్శనం కలిగి పనిచేయునట్లు ప్రార్థించండి.

**విద్యానగర్:** ఇజియఫ్ ప్రారంభం, బ్రదర్ డేవిడ్ బొలంపల్లికి ఉద్యోగం పర్మినెంట్ అయినందుకు, బాలురకు ఇబియస్ ప్రారంభమైనందుకు స్తుతించండి.

నూతన గ్రాడ్యుయేట్స్ చేర్చబడునట్లు, గార్ల్స్ ఇబియస్, బిబియస్ ఫలభరితంగా జరుగునట్లు, కళాశాలల్లో, హాస్టల్స్‌లో కాంటాక్ట్స్, గ్రాడ్యుయేట్స్ కుటుంబాలు, వారి పిల్లల చదువుల కొరకు ప్రార్థించండి.

**వనస్థలిపురం:** దేవుని నడిపింపు, కాపుదలను బట్టి, ఇజియఫ్ క్రమంగా జరుగుతున్నందుకు, బ్రదర్ నవీన్ కుటుంబం కొత్తగా వచ్చినందుకు స్తుతించండి.

బైబిల్ స్టడీస్, యంపిసిలు క్రమంగా జరుగునట్లు ప్రార్థించండి.

**మేడ్చల్:** గ్రాడ్యుయేట్ ఫ్యామిలీస్‌కు, విద్యార్థులకు దేవుని కాపుదల, విద్యార్థుల ఫలితాలు, జరిగిన వ్యాలడిక్టరీ, ఇనాగురల్‌ను బట్టి స్తుతించండి.

నూతన బైబిల్ స్టడీస్, కాంటాక్ట్స్, అర్థవంతమైన ఇజియఫ్ బైబిల్ స్టడీస్, ఈ-క్యాంపు కొరకు ప్రార్థించండి.

**మోతీనగర్:** ఫిజికల్‌గా ఇజియఫ్, బైబిల్ స్టడీస్‌ను ప్రారంభించగలిగినందుకు స్తుతించండి.

విద్యార్థులు, గ్రాడ్యుయేట్స్ ఇన్వాల్వ్ అగునట్లు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహాల కొరకు ప్రార్థించండి.

**హయత్ నగర్:** గత నెలలో దేవుని నడిపింపు, భద్రతను బట్టి స్తుతించండి.

పిల్లల చదువు, ఆరోగ్యం, స్కూల్ ప్రయాణాలు, గ్రాడ్యుయేట్స్ ఉద్యోగాల కొరకు ప్రార్థించండి.

**కొంపల్లి:** బ్రదర్ వరప్రసాద్ కుటుంబానికి దేవుని కృప, నిస్సీ షారోన్ ఇంటర్‌లో మంచి మార్కులు తెచ్చుకున్నందుకు, దేవుడు ఆరోగ్యాన్ని ఇచ్చినందుకు, సంపంగి శ్రీనివాస్‌కు ఆర్థిక సమస్యలు తీరినందుకు, ఎఫ్రాయిమ్‌కు ఇంటర్ మొదటి సం॥లో రాష్ట్ర 6వ ర్యాంక్ వచ్చినందుకు స్తుతించండి.

బ్రదర్ వరప్రసాద్ కూతురు లేఖనా గ్లోరీకి జలుబు, దగ్గు తగ్గునట్లు, కుటుంబానికి దేవుని కాపుదల, జస్టిన్ రాయ్ పరీక్షలకు, ఎక్స్టర్నల్ ల్యాబ్ పరీక్షలకు సిద్ధపాటు, జలుబు, దగ్గు తగ్గునట్లు, రెగ్యులర్‌గా బిబియస్‌కు హాజరగునట్లు, డైసీ రాయ్ పీజీసెట్ పరీక్షలు, ఇఫ్లూలో పిహెచ్‌డి ఎంట్రన్స్ పరీక్ష, కొరకు, సంపంగి శ్రీనివాస్‌కు సరైన ఉదోగ్యం దొరుకునట్లు, కుటుంబ రక్షణ, ఆనంద్ కొరకు, బ్రదర్ సతీష్ గ్రూప్ 1 ప్రిపరేషన్, కుమార్తె ఆలిస్ క్రిస్టినా దయాబెటిక్ నుండి స్వస్థత ఆర్థిక సమస్యలలో దేవుని సహాయం కొరకు, అభిషేక్ కుటుంబం, ఆర్థిక అవసరాలు, చదువు, నిస్సీ షారోన్ నీట్‌లో సీటు పొందడానికి, సోదరుని ఎన్డీయేకు సిద్ధపాటు, స్టీఫెన్‌కు బిటెక్‌లో డేటా సైన్స్‌లో సీటు వచ్చునట్లు ప్రార్థించండి.

## నార్త్ తెలంగాణ

రీజినల్ కో-ఆర్డినేటర్: సహో. కె. శ్రీనివాస్ రావ్
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్:
ఆదిలాబాద్ - సహో. ఆర్.రమేష్ (జాన్ వెస్లీ)
కరీంనగర్ - సహో.డి.రాము
స్టాఫ్ :
కరీంనగర్ - సహో.ఎన్.మోహన్ & సహోదరి స్నేహ లత
ఆదిలాబాద్ - సహో. సి.రఘుపతి
స్టాఫ్ కో-ఆర్డినేటర్ : మంచిర్యాల - సహో. కె.కిరణ్ కుమార్

**అసిఫాబాద్:** గత సం॥ పరిచర్యలో దేవుని సహాయాన్ని బట్టి స్తుతించండి.

ఇజియఫ్, ఇయు బైబిల్ స్టడీస్ అర్థవంతంగా జరుగునట్లు ప్రార్థించండి.

**బెల్లంపల్లి:** గత సం॥ పరిచర్యలో దేవుని సహాయాన్ని

బట్టి, సింగరేణిలో అప్రెంటిస్ ట్రైనింగ్‌కు బ్రదర్ తిమోతి ఎన్నికైనందుకు స్తుతించండి.

నూతన ఇయు, ఇజియఫ్ బైబిల్ స్టడీస్ ఆరంభం, పరిచర్యలో విద్యార్థులు మరియు గ్రాడ్యుయేట్స్ చొరవ కొరకు ప్రార్థించండి.

**మందమర్రి:** గత సం।। పరిచర్యలో దేవుని సహాయాన్ని బట్టి స్తుతించండి.

నూతన ఇయు, ఇజియఫ్ బైబిల్ స్టడీస్ ఆరంభం, పరిచర్యలో విద్యార్థులు మరియు గ్రాడ్యుయేట్స్ చొరవ కొరకు ప్రార్థించండి.

**మంచిర్యాల:** అందరికి దేవుని కాపుదల, భద్రతను బట్టి, అనారోగ్యంతో ఇబ్బందిపడిన గ్రాడ్యుయేట్స్ కోలుకున్నందుకు స్తుతించండి.

వేంపల్లి, మంచిర్యాల, ఆర్‌కెపి, శ్రీరాంపూర్‌లో క్రొత్త బైబిల్ స్టడీస్ ఆరంభం, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న గ్రాడ్యుయేట్స్ కొరకు ప్రార్థించండి.

**హుస్నాబాద్:** గత సం।। పరిచర్యలో దేవుని సహాయాన్ని బట్టి, బైబిల్ స్టడీస్ అర్థవంతంగా జరుగుతున్నందుకు స్తుతించండి.

నూతన కమిటీ ఏర్పాటు, పరిచర్య, విద్యార్థుల సెమిస్టర్ పరీక్షలు, ఔట్‌గోయింగ్ విద్యార్థులు, క్యాంపస్ ప్రేయర్ ప్లాన్ కొరకు మరియు దానిని అమలుపరచునట్లు ప్రార్థించండి.

**గోదావరిఖని:** విద్యార్థులకు జరుగుతున్న బైబిల్ స్టడీస్‌ను బట్టి స్తుతించండి.

పరిచర్యలో అభివృద్ధి, ఎక్కువ మంది విద్యార్థులు ఇబియస్‌కు వచ్చునట్లు, సిస్టర్ మారియాకు టీబీ నుండి స్వస్థత కొరకు ప్రార్థించండి.

**కరీంనగర్:** ఇంతవరకు దేవుని నడిపింపు మరియు కాపుదల, నూతన ఇయు, ఇజియఫ్ కమిటీలు, జరిగిన ఎల్‌టి క్యాంపును బట్టి స్తుతించండి.

ఇనాగురల్, కాంపిటేటివ్ పరీక్షలకు సిద్ధపడుతున్న ఔట్‌గోయింగ్ విద్యార్థులు కొరకు ప్రార్థించండి.

**కాటారం:** క్రమంగా ఇజియఫ్, బిబియస్, మైక్రోప్రేయర్ సెల్స్ జరుగుతున్నందుకు, విద్యార్థులు, గ్రాడ్యుయేట్స్ కాపుదలను బట్టి స్తుతించండి.

బ్రదర్ రాము పిల్లల కొరకు, జ్వరంతో బాధపడుతున్న డేవిడ్, జాయ్ నిమిత్తం, జరగనున్న పరిచర్య కొరకు ప్రార్థించండి.

**నిర్మల్:** ఎల్‌టి కాంప్ మంచిగా జరిగినందుకు, నూతన గ్రాడ్యుయేట్స్ వచ్చినందకు, దీప్తి నిర్మల్ ఇజియఫ్‌కు వచ్చినందుకు, ఇనాగురల్ వచ్చినందుకు స్తుతించండి.

రాయ్‌పూర్, కండ్లి, దిలావర్‌పూర్, నిర్మల్, ఖాన్‌పూర్, సారంగపూర్‌లలో బైబిల్ స్టడీస్ క్రమంగా మరియు అర్థవంతంగా జరుగునట్లు, గ్రాడ్యుయేట్ ఫ్యామిలీస్ (సిస్టర్ సలోమి, బ్రదర్స్ జీవరత్నం, సతీష్, దయాకర్, నవీన్, క్రిస్టోఫర్, ఆనంద్, విజయ్) ఉద్యోగాలు, పరిచర్య, కుటుంబాన్ని బ్యాలెన్స్ చేసుకొనునట్లు, దీప్తి కొరకు, సిస్టర్ నళిని సుఖప్రసవం కొరకు ప్రార్థించండి.

**సారంగపూర్:** ఆర్మూర్ నుండి సుకన్య, సుగంధలు యల్‌టి క్యాంపుకు హాజరైనందుకు, గ్రాడ్యుయేట్ బ్రదర్ రమేష్‌కు దేవుడు మంచి ఆరోగ్యం ఇచ్చినందుకు స్తుతించండి.

సుకన్య చదువు, ఆత్మీయ జీవితం, బ్రదర్ రమేష్ ఆరోగ్యం, సిస్టర్ ప్రవీణ టీచర్ డ్యూటీ కొరకు ప్రార్థించండి.

**జేఎన్‌టీయూ కొండగట్టు:** దేవుని కాపుదల, విద్యార్థులు ప్రాజెక్ట్ వర్క్‌లో కీలక భాగం పూర్తి చేయగలిగిన దానిని బట్టి స్తుతించండి.

## వెస్ట్ తెలంగాణ

రీజినల్ కో-ఆర్డినేటర్: సహో. ఆర్. వినయ్ కుమార్
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్: నిజామాబాద్ - సహో. బి. విజయ్ కుమార్
మెదక్ - సహో. ఇమ్మాన్యుయేల్
స్టాఫ్ :
సంగారెడ్డి - సహో.యన్.శ్రీనివాస్ & సహోదరి ఉష
కామారెడ్డి-సహో.సి.సిహెచ్.నాగరాజ్ & సహోదరి శాంతి

**పఠాన్‌చెరు:** ఇనాగురల్, కమిటీ మెంబర్స్ ఓరియంటేషన్ మంచిగా జరిగినందుకు స్తుతించండి.

ఆర్‌సిపురం, బండ్లగూడ, బీరంగూడ, పఠాన్‌చెరు, ఇస్నాపూర్‌లలో గాస్పల్ ఈవినింగ్స్ కొరకు ప్రార్థించండి.

**జీడిమెట్ల:** ఇనాగురల్ మంచిగా జరిగినందుకు, ఇంతవరకు అందరికి కాపుదలను బట్టి స్తుతించండి.

కుడిచేయి బొటన వ్రేలిని కోల్పోయిన బ్రదర్ లక్ష్మీనారాయణ కూతురి కొరకు, సోదరుని కోల్పోయిన బ్రదర్ నోవాకు ఆదరణ, పరిచర్యలో దేవుని నడిపింపు కొరకు ప్రార్థించండి.

**బాన్స్‌వాడ:** రెండు గ్రాడ్యుయేట్ ఫ్యామిలీస్ బ్రదర్స్ భరత్, ప్రసాద్ కాంటాక్ట్స్‌ను బట్టి స్తుతించండి.

వార్షిక ప్రణాళిక, ఫ్యామిలీ కాన్ఫరెన్స్, ఔట్ గోయింగ్ విద్యార్థులు సందీప్, జ్ఞానేశ్వర్, నూతన ఇజియఫ్ కమిటీ ఏర్పాటు కొరకు ప్రార్థించండి.

**జహీరాబాద్:** కోహిర్‌లో ప్రారంభమైన ఇబియస్, విద్యార్థినీల బైబిల్ స్టడీ ఆరంభమైనందుకు, నూతన ఇజియఫ్ కమిటీని బట్టి స్తుతించండి.

సిస్టర్ ఆషా సుఖప్రసవం, ఇజియఫ్ కమిటీ పరిచర్యలో చొరవ, స్థానికంగా అర్థవంతమైన పరిచర్య కొరకు ప్రార్థించండి.

**కామారెడ్డి:** డిగ్రీ పరీక్షలు పూర్తయినందుకు, ఇజియఫ్ బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగుతున్నందుకు స్తుతించండి.

నూతన ఇయు, ఇజియఫ్ కమిటీల ఏర్పాటు, ఔట్‌గోయింగ్ విద్యార్థుల భవిష్యత్తు, చదువు కొరకు ప్రార్థించండి.

## ఈస్ట్ తెలంగాణ

రీజినల్ కో–ఆర్డినేటర్: సహో.వేణు
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్:
ఖమ్మం – సహో.సుధాకర్
వరంగల్ – సహో.టి.నాగరాజ్
స్టాఫ్ :
వరంగల్ – సహో.జి.సందీప్ & సహోదరి సుమ సింధూరి
స్టాఫ్ ఆన్ ప్రొబేషన్: ఖమ్మం – సహో.పి.నాగేశ్వరరావు

**వరంగల్:** యల్‌టి క్యాంపుకు 14 మంది హాజరైనందుకు, అందరికి దేవుని కాపుదల, భద్రతను బట్టి స్తుతించండి.

విద్యార్థులు, గ్రాడ్యుయేట్స్ కుటుంబాలు, నూతన కమిటీ ఏర్పాటు, స్టాఫ్ కుటుంబం మరియు వారి పరిచర్య, ప్రయాణాలు, ఆరోగ్యం కొరకు, బ్రదర్స్ హరిబాబు, నాగరాజు కుటుంబాలు కొత్త ప్రదేశంలో స్థిరపడటానికి, ఔట్‌గోయింగ్ విద్యార్థుల భవిష్యత్తు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహాలు, ఇబియస్, బిబియస్, యంపిసిలు అర్థవంతంగా జరుగునట్లు ప్రార్థించండి.

## సౌత్ తెలంగాణ

రీజినల్ కో–ఆర్డినేటర్: సహో. వెంకన్న
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: నల్గొండ – సహో. జి.సుందరం
మహబూబ్‌నగర్ – సహో. వెంకటస్వామి
స్టాఫ్ :
మహబూబ్‌నగర్ – సహో. రాజ్ కుమార్
స్టాఫ్ ఆన్ ప్రొబేషన్: నల్గొండ – సహో.సుధాకర్ & సహోదరి కళ్యాణి

**మిర్యాలగూడ:** గత సం॥ పరిచర్యలో దేవుని సహాయాన్ని బట్టి, 6 గురు యల్‌టి క్యాంపుకు హాజరైనందుకు స్తుతించండి.

యల్‌టి క్యాంపుకు హాజరైన వారు పరిచర్యలో చొరవ తీసుకునేటట్లు, విద్యార్థుల చదువు, వారి కుటుంబ సభ్యుల రక్షణ, యంపిసిలు, బిబియస్, ఇబియస్‌లు క్రమంగా, అర్థవంతంగా జరుగునట్లు, గ్రాడ్యుయేట్స్ కుటుంబాలు పరిచర్యలో చొరవ తీసుకునేటట్లు ప్రార్థించండి.

**చౌటుప్పల్:** ఇజియఫ్ జరుగుతున్నందుకు, క్రమంగా ప్రతినెల కాంట్రిబ్యూషన్ పంపగలుగుతున్నందుకు స్తుతించండి.

విద్యార్థుల కాంటాక్ట్స్, నూతన ఇబియస్ ఆరంభం, సింగిల్ గ్రాడ్యుయేట్స్ కెరీర్, ఉద్యోగాల కొరకు ప్రార్థించండి.

**నకరేకల్:** యల్‌టి క్యాంపుకు ఒకరు హాజరైనందుకు, నూతన ఇజియఫ్ కమిటీని బట్టి స్తుతించండి.

విద్యార్థుల కాంటాక్ట్స్, విద్యార్థినీ విద్యార్థులకు నూతన ఇబియస్ ఆరంభం కొరకు ప్రార్థించండి.

**భువనగిరి:** గ్రాడ్యుయేట్స్ అందరికి దేవుని కాపుదల, భద్రతను బట్టి స్తుతించండి.

భువనగిరి, ఆలేర్ బైబిల్ స్టడీస్ పునః ప్రారంభం కొరకు, బిబియస్, ఇబియస్, యంపిసిలు అర్థవంతంగా జరుగునట్లు, విద్యార్థుల చదువు, వారి ఆత్మీయ ఎదుగుదల, సింగిల్ గ్రాడ్యుయేట్స్ కెరీర్ మరియు ఉద్యోగాలు, గ్రాడ్యుయేట్స్ కుటుంబాలు ఆర్థిక అవసరాలు, పిల్లల చదువు, ఆత్మీయ జీవితం, కృప మరియు గ్రేస్‌ల ఆరోగ్యం కొరకు ప్రార్థించండి.

**హాలియా:** అందరికి మంచి ఆరోగ్యం, ఒక కాంటాక్ట్ స్టూడెంట్‌ను బట్టి స్తుతించండి.

స్థానిక పరిచర్య అభివృద్ధి, బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగునట్లు, పరిచర్య పట్ల అవగాహన కలిగినవారు వచ్చునట్లు, నూతన కాంటాక్ట్స్ కొరకు ప్రార్థించండి.

**నల్గొండ:** రెగ్యులర్ బైబిల్ స్టడీస్‌ను బట్టి స్తుతించండి.

యంజియూ బైబిల్ స్టడీ, విశ్వాస విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల, చదువుల కొరకు ప్రార్థించండి.

**హుజూర్‌నగర్:** వార్షిక ప్రణాళిక, కమిటీ ఏర్పాటు, ప్రేయర్ వీక్ పూర్తి, జరిగిన ఇనాగురల్, విద్యార్థులకు, గ్రాడ్యుయేట్లకు దేవుని కాపుదల, భద్రతను బట్టి స్తుతించండి.

ప్రోగ్రామ్స్ మంచిగా జరుగునట్లు, బ్రదర్ సాత్విక్‌కు ఉద్యోగం వచ్చునట్లు, సిస్టర్స్ లేఖన,

హదస్సాల సుఖప్రసవం, గ్రాడ్యుయేట్స్ పిల్లల, విద్యార్థుల చదువులు, రెగ్యులర్ ఇబియస్, బిబియస్, యంపిసిలు, ప్రేయర్ వాక్స్, కంబైన్డ్ గ్యాదరింగ్స్ కొరకు ప్రార్థించండి.

**కోదాడ:** జరిగిన వ్యాలడిక్టరీ, ఔట్‌గోయింగ్ స్టూడెంట్స్ జాషువా, జోనాతాన్, మాధూరి, కళ్యాణి, పదవ తరగతి, ఇంటర్ ఫలితాలు, డా॥ కె. ఆనంద్ ట్రాన్స్‌ఫర్‌ను బట్టి స్తుతించండి.

ఇయర్ ప్లాన్, ఇయు కమిటీ, ప్రేయర్ వీక్, ఇనాగురల్ కొరకు, నూతన ఇబియస్ ప్రారంభం, ఔట్‌గోయింగ్ విద్యార్థుల భవిష్యత్తు, రెగ్యులర్ బిబియస్, ఇజియఫ్, బ్రదర్ ఆడమ్ షోల్డర్ ఫ్రాక్చర్ నుండి కోలుకొనునట్లు, బ్రదర్ జోసఫ్ వివాహం, ప్రవీణ్ యంయస్సీ పరీక్ష, నూతన ఇబియస్‌లను గ్రామాలలో ప్రారంభించుటకు, గ్రాడ్యుయేట్ పిల్లల రక్షణ, చదువు, ఆరోగ్యం, స్టాఫ్ బ్రదర్ ప్రభాకర్, పిల్లలు రీనా, రూబిల కొరకు, ఇయు విద్యార్థుల భవిష్యత్తు, ఆరోగ్యం, చదువులు, ఆత్మీయ ఎదుగుదల కొరకు ప్రార్థించండి.

**మహబూబ్‌నగర్:** గత సం॥లో జరిగిన పరిచర్య, పాలమూరు యూనివర్శిటీలో జరిగిన బైబిల్ స్టడీస్‌ను బట్టి స్తుతించండి.

కమిటీ సభ్యులు యూనిటీతో పనిచేయడానికి, గాస్పల్ ఈవెనింగ్స్ ప్లానింగ్ కొరకు ప్రార్థించండి.

"ప్రతిదీ నీపై ఆధారపడినట్లుగా పని చేయి. అంతా దేవునిపై ఆధారపడినట్లుగా ప్రార్థించు."

– సెయింట్ ఇగ్నేషియస్ లయోలా



## ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు విజ్ఞప్తి

సెప్టెంబర్ నెలలో వచ్చే ప్రార్థనాంశాలకు ఆగష్టు 10వ తారీఖు లోపల ఇ.యు, ఇ.జి.యఫ్‌కు చెందిన ప్రాముఖ్యమైన రెండు స్తుతి మరియు రెండు ప్రార్థనాంశాలను మాత్రమే వివి ప్రేయర్ పాయింట్స్ లింక్ ద్వారా పంపించగలరు. రచనపై ఆసక్తి కలిగిన వారు తమ వ్యాసములు, కథలు, కవితలు editorvv2018@gmail.com కు పంపించగలరు.

✦ ✦ ✦ ✦ ✦ ✦ ✦ ✦

## జూలై '22 పజిల్ - గలతీయులకు (1 - 2 అధ్యాయాలు)

**జవాబులు**

**అడ్డం**

2. అరేబియా
3. ప్రస్తుతపు దుష్టకాలములో
7. ముఖాముఖిగా
9. గ్రీసు
10. పదునాలుగు
12. సువార్త సత్యము
14. నరునివేషము
15. శాపగ్రస్తుడు
16. బీదలను
17. ధర్మశాస్త్రసంబంధ

**నిలువు**

1. క్రీస్తు
2. అపొస్తలుడుగా
4. తల్లిగర్భమునందు పడినది మొదలు
5. పారంపర్యాచారమందు
6. భిన్నమైన సువార్త
8. ముఖపరిచయము
11. దేవుని కృపను
13. ధర్మశాస్త్రము

**విజేతలు:** 1. వై. సంతోష ఇమ్మాన్యుయేల్, సంగారెడ్డి 2. శ్రీలత బాలజీ, హైయత్‌నగర్ 3. మహేశ్వరి, స్టడీ సెంటర్

# TREASURER'S REPORT

## కోశాధికారి కలం నుండి.....

ప్రియమైన **యుఇయస్ఐ-టియస్** కుటుంబ సభ్యులకు ప్రభుక్రీస్తు నామంలో శుభములు.

ఒకరోజు ఫ్లెమింగ్ అనే ఒక పేద స్కాటిష్ రైతుకు సమీపంలోని తడి బురద నేల నుండి ఏడుపు వినిపించింది. అక్కడ, భయంకరమైన నల్లటి బురదలో నడుము వరకు ఇరుక్కుపోయిన బాలుడు కనిపించాడు. ఆ బాలుడు అరుస్తూ తనను విడిపించుకోవడానికి చాలా కష్టపడుతున్నాడు. రైతు ఫ్లెమింగ్ నెమ్మదిగా భయంకరమైన మరణం నుండి ఆ బాలుడిని రక్షించాడు. మరుసటి రోజు, సొగసైన దుస్తులు ధరించిన ఒక గొప్ప వ్యక్తి ఫ్లెమింగ్ ఇంటికి వచ్చి, ఫ్లెమింగ్ రక్షించిన బాలుడి తండ్రిగా పరిచయం చేసుకున్నాడు. 'నువ్వు నా కొడుకు ప్రాణాన్ని కాపాడావు కాబట్టి నేను నీకు కొంత వెల చెల్లించాలనుకుంటున్నాను' అన్నాడు. అందుకు ఫ్లెమింగ్ నేను చేసినదానికి చెల్లింపును అంగీకరించలేను అన్నాడు. అయితే బాలుని తండ్రి ఫ్లెమింగ్‌తో నేను నీ కొడుకును చదివిస్తాను అన్నాడు. కాలక్రమేణా, ఫ్లెమింగ్ కుమారుడు లండన్‌లోని సెయింట్ మేరీస్ హాస్పిటల్ మెడికల్ స్కూల్ నుండి పట్టభద్రుడయ్యాడు మరియు పెన్సిలిన్‌ను కనుగొన్న ప్రముఖ సర్ అలెగ్జాండర్ ఫ్లెమింగ్ అయ్యాడు. కొన్ని సంవత్సరాల తర్వాత, గొప్ప వ్యక్తి కుమారుడు న్యుమోనియాతో బాధపడ్డాడు. అతనిని ఏది రక్షించింది? పెన్సిలిన్. ఆ గొప్ప వ్యక్తి పేరు లార్డ్ రాండోల్ఫ్ చర్చిల్. అతని కొడుకు పేరు సర్ విన్స్టన్ చర్చిల్. అందుకే పౌలు మనం మేలుచేయుటయందు, (ప్రాముఖ్యముగా విశ్వాసులకు మేలుచేయుటయందు) విసుకక యుందము అని ప్రోత్సహిస్తున్నాడు. "మనము మేలుచేయుటయందు విసుకక యుందము. మనం అలయక మేలు చేసితిమేని తగినకాలమందు పంటకోతుము. కాబట్టి మనకు సమయము దొరకినకొలది అందరియెడలను, విశేషముగా విశ్వాసగృహమునకు చేరినవారియెడలను మేలు చేయుదము" (గలతీ 6:9-10). 6-10 వచనములలో మూడు పదాలు ఎక్కువగా వాడాడు. 1. విత్తడం 2. పంట కోయడం 3. మేలు చేయడం. విసుగు, అలసట లేకుండా మేలు చేయడానికి దేవుడు సహాయం చేయును గాక.

> **ప్రశ్న:** మా ఇజియఫ్ అకౌంట్‌లో బ్యాలెన్స్ **'జీరో'** చేయాలని అనుకొంటున్నాం, ఎక్కడ అవసరత ఉంది?
> **జవాబు:** మీ ఇజియఫ్ అకౌంట్ బ్యాలెన్స్‌ను **'జీరో'** చేసి, స్టడీ సెంటర్ పనుల నిమిత్తం లేక జూలై మాసంలో ఉన్న కొరత నిమిత్తం పంపగలరు.

**స్తుతించండి**

1. స్టాఫ్‌కు సకాలములో 100% జీతములు ఇవ్వగలిగిన దాన్ని బట్టి
2. చక్కగా జరిగిన స్టేట్ కౌన్సిల్‌ను బట్టి
3. ఈ నెల నుండి జార్ఖండ్ రాష్ట్ర పరిచర్యకు కూడా డబ్బును పంపగలిగినదానిని బట్టి

**ప్రార్థించండి**

1. స్టడీ సెంటర్ ఇంటర్నల్ రోడ్స్ మరియు మిగిలిన పనులు పూర్తవడం కొరకు
2. స్టడీ సెంటర్‌కు అవసరమైన 'మల్టీ ఫంక్షన్' ప్రింటర్ నిమిత్తం కావలసిన రూ. 2 లక్షల కొరకు
3. గత రెండు మాసాల కొరత మొత్తం రూ.1,89,216.34/- తీర్చబడులాగున
4. స్టేట్ కౌన్సిల్‌లో తీర్మానించిన రీతిగా, ఈ నెల నుండి పెరిగిన రాష్ట్ర బడ్జెట్ నెలకు రూ. 9.7 లక్షల కొరకు
5. ఫేజ్-2 స్టాఫ్ హెల్త్ ఇన్సూరెన్స్ రూ. 56,000/- కొరకు
6. స్టాఫ్ చిల్డ్రన్ ఎడ్యుకేషన్ రూ. 65,000/- కొరకు

ఇట్లు
క్రీస్తులో మీ సహోదరుడు
సురేష్ అర్జా

| UESI - TS MONTHLY REQUIREMENT - Rs. 8.7 Lacs. | | | |
|---|---|---|---|
| Jul-22 | | | |
| RECEIPTS | Rs. | PAYMENTS | Rs. |
| General Contribution | 6,64,402.00 | Field Staff Salary | 3,31,839.50 |
| Staff Support | 89,600.00 | Field Staff Reimbursement (HRA,MA,TA) | 1,68,863.00 |
| Contributions towards Deficit | 30,000.00 | Office Staff Salaries | 75,383.50 |
| UESI TS COUNCIL | 37,350.00 | Office Staff Reimbursement (HRA,MA,TA) | 57,104.00 |
| UESI TS Prayer Day | 15,000.00 | Staff Health Insurance Phase - I | 7,120.00 |
| **Current Deficit** | **1,89,216.34** | UESI | 25,000.00 |
| | | NEGF | 3,000.00 |
| | | Bihar State Support | 16,000.00 |
| | | Jharkhand State Support | 8,000.00 |
| | | Gratuity Fund | 16,600.00 |
| | | Subsidy to VV | 10,000.00 |
| | | UESI TS COUNCIL | 1,11,572.00 |
| | | UESI TS Prayer Day | 45,955.00 |
| | | Repairs & MaintMaintenance | 27,365.60 |
| | | Previous Deficit | 121765.74 |
| Total | 10,25,568.34 | Total | 10,25,568.34 |
| OTHER FUNDS | | | |
| RECEIPTS | Rs. | PAYMENTS | Rs. |
| UESI (Support from EGF's) | 2,56,850.00 | UESI | 2,56,850.00 |

# దేశభక్తి

దేశం ఘోషిస్తోంది
దేశభక్తి పేరుతో జరిగే
అన్యాయాన్ని చూసి!

స్వేచ్ఛ సెగలు కక్కుతోంది
రెక్కలు కత్తిరిస్తూ బోధించే
స్వేచ్ఛా ప్రసంగాలను విని!

దేశమంటే మనుషులోయ్ అంటూ
గళమెత్తిన గురజాడకు
సలాం కొట్టిన దేశమే
మనిషిని మట్టిలా భావిస్తుంటే
తట్టుకోలేకపోతోంది!

నా దేశాన్ని ప్రేమిస్తున్నానంటూ
ప్రతిజ్ఞ చేసినవారే
తోటి భారతీయులను ద్వేషిస్తుంటే
సహోదరత్వ హృదయం
తల్లడిల్లిపోతోంది!

కులాల మురికితనం
మతాల కరుకుతనం
ఈ దేశ గడ్డపై
రొమ్ము విరుస్తూ తిరుగుతుంటే
సామరస్య హృదయం
నెత్తురై ప్రవహిస్తోంది!

స్వార్థపు ధ్యేయాలే
అదృశ్య పంజరాలై
దేశాభ్యుదయ రెక్కల చుట్టూ
అల్లుకుపోతుంటే
స్వేచ్ఛా హృదయం
ఆకలితో కేకలేస్తోంది!

దేవా...
నాడు నీ వాక్యమేగా
దేశానికి దీపమైంది!
నీ అహింసా మార్గమేగా
భారతానికి స్వేచ్ఛనిచ్చింది!

ప్రేమజాడలు మారిన లోకంలో
నీవు బోధించిన ఆజ్ఞలే
మాకు అడుగుజాడలు!
దైవభక్తికీ, దేశభక్తికీ
అవి నిలువెత్తు నిర్వచనాలు!

నీ ఆజ్ఞల్ని
మనసులో ధ్యానించగానే
దేశ హృదయం ప్రశ్నించిందిలా!

సృష్టికర్తను ప్రేమించడం కంటే
దైవభక్తేముంది!
పొరుగువారిని ప్రేమించడం కంటే
దేశభక్తేముంది!!

– ఎస్. ఈశ్వర్ (ఆర్కిటెక్ట్)
మెహదీపట్నం

Edited Printed and Published by Mr. Dasari Rajesh for UESI-TS Publication Trust,
H. No: 6 - 68/36, Jangampet Village, Jinnaram Mandal, Sangareddy District, Pin-502319
Printed at Marvellous Printers, Nallakunta, Hyderabad.
(For Private Circulation Only)